Regd No. B. M1. 18.

50th Year of Publication స్వర్ణోత్సవ సంవత్సరం
ఒక్కప్రతి 50 పైసలు

శుక్రవారం 14-12-1979

డీజెల్ జీప్

రన్నింగ్ కండిషనులో-
టిప్‌టాప్‌గా వున్నది,
వెంటనే అమ్మబడును

వివరాలకు—

BOX NO : 292
ZAMIN RYOT
NELLORE

జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 50 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 49

Phone : 1843
1979 SEP. లో INTER PASS
అగువారు
1980 MARCH లో
Ist Year B.A./B. Com.,
ల వ్రాయవచ్చు.
రాజా
ట్యుటోరియల్స్
వి. ఆర్. కాలేజి దగ్గర
నెల్లూరు
బ్రాంచి: ఫిష్ మార్కెట్ ఎదురుగా

ఢిల్లీ-హైదరాబాద్ సంబంధాలు నిన్న నేడు బెట్టబడినాయా?

ఢిల్లీ-హైదరాబాదు సంబంధాలు కాస్తా కాస్త బెట్టుపడ్డాయనే పుకారు తీవ్రంగా వుంది. ఢిల్లీ-హైదరాబాదులంటే ఇందిరా గాంధీ, ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి అని ఈ పరిశీలకుని భావం. ఇది రహస్యంగాకూడా ఏమీలేదు పత్రికలకుకూడా ఎక్కింది.

లోక్‌సభ అభ్యర్థుల నిర్ణయంలో ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి పూర్తిగా విస్మరింపబడినాడని, నిన్న నేడు వారిద్దరిమధ్య సంబంధాలు బెట్టుపడడానికి అదే కారణ



మని అంటున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఇందిర పర్యటన జరిగినరోజు చెన్నారెడ్డిగారు ఢిల్లీలోనేవున్నారు సతీసమేతంగా మోదీనగర్ యాత్ర పెట్టుకొన్నారు. జాతీయ నాయకత్వ సమయంలో తనకు పిలుపు వస్తుందని ఆయన ఆంధ్రగెస్టుహౌస్‌లో నిరీక్షిస్తూ కూర్చున్నాడు. చివర్న పోస్టింగ్‌వార్త తెచ్చారు-చిన్న నిరుక రైతోయిందని. ఆగ్రహోదగ్రుడైన ముఖ్యమంత్రి మోదీనగర్‌కు కూడా పోకుండా విమానంఎక్కి హైదరాబాదు చేరుకున్నారట ఢిల్లీనుండి హైదరాబాదు చేరిన కథనాలు ఈ విధంగా వున్నాయి.

ఈ వదంతులను నమ్మడమూ కష్టంగా వుంది, నమ్మకపోవడమూ అసాధ్యంగా వుంది. ఇందిరా కాంగ్రెస్‌కు మిగిలిన ఏకైక ముఖ్యమంత్రి చెన్నారెడ్డి. అర్స్ ద్రోహంచేసినా ఆయన ఇందిరాగాంధికి విశ్వాసపాత్రుంగావున్నారు పార్టీకి, ఎన్నికలకు కూడా పెద్ద అండఆయనే అటువంటి చెన్నారెడ్డిని తన స్వంత రాష్ట్రం

—కొరవ 7వ పేజీలో



రఘునాథ రెడ్డి మోసపోయాడు!

కేంద్ర మాజీమంత్రి శ్రీ కె.వి. రఘునాథరెడ్డి. పాపం, మోసపోయాడు.

ఆయన ఒంగోలు సీటు ఆశించాడు. వెంగళరావుగారు తన స్వస్థానమైన ఖమ్మం ఇచ్చేసినా ఆటు ఆయనకు అటుకూడా దక్కలేదు. అవమానితుడైన రఘునాథరెడ్డి వెంగళరావును నిందిస్తూ ఒక పెద్ద పత్రికలకెక్కాడు. సీటు రాకపోయింది ఒకవెర్రి అయితే, మోసాన్ని సరియైనదని చెప్పుకోవడం అంతకంటే పెద్దవెర్రి.

రఘునాథరెడ్డిగారు రాజకీయ సిద్ధాంతికారి. పత్రికలతో సంబంధం వుండేవారుకాదు. సిద్ధాన్తమోజావంటి ట్రీ వంటివారి కుండేదికాని ఆతడు అలకెందుకుంటుంది? మొత్తానికి రఘునాథరెడ్డిగారు తన స్థానాన్ని తాను తెలుసుకున్నారు.

రాష్ట్రంలో ఇం. కాం. కు ఎడతెగని వలస!

రాష్ట్రంలో ఇందిరాకాంగ్రెస్‌లోకి వచ్చే వారివలన ఎక్కువైపోయింది వలసల వార్తలేనిరోజు వుండడంలేదు. రాష్ట్రంలో శాసనసభకు ఇందిరాకాంగ్రెస్ సభ్యులుగా 175 మంది ఎన్నికైతే, ఈనాడుదానిబలం 220 దీనిబట్టి వలస ఎంతవేగంగా సాగుతు దేదీ తెలుస్తుంది ఈ వలసలనేవి జనతా, అర్స్ కాంగ్రెస్‌లనుండి ఇం కాం కు జరుగుతున్నదేగాని, ఇం కాం నుండి ఇతర పార్టీలోకి పోవడంలేదు. దీనికి రెండుకారణాలుకనబడతాయి. అధికారాన్ని అంటిపెట్టుకొనువుండే అవకాశవాద మనస్తత్వం ఒకకారణం రెండవది, అన్ని పార్టీలు విఫలతే, జనతకు ఆమోదయోగ్యంగా కాదు ఇందిరాగాంధీ నాయకత్వము, ఇం. కాం. పార్టీకప్ప దేశానికి మరొకదిక్కులేదనే నిర్ణయానికి రావడం రెండవది. మూడవవర్గంకూడా ఇంకొకటి వుండవచ్చు ఈసారి గెలుపు ఇందిరా

> మహా రాజకీయ
> పరిశీలకుడు

గాంధీదిగాంట్లే, ఆమె అధికారానికి రాబోతున్నదనే వాతావరణం దట్టంగా అలముకున్నదిగనుక్క. అందులో దూరదమే వివేకమనుకు వారూ వుంటారు

రాష్ట్ర జనతాపార్టీ మాజీ అధ్యక్షుడు, రాష్ట్రీయ డాక్టర్ సంజీవరెడ్డికి అతి విశ్వాసపాత్రుడైన శ్రీ ఎం. వి. యస్. సుబ్బరాజు, మరో ఏడెనిమిదిమంది శాసనసభ్యులు ఇం కాం, లో చేరాలనుకున్నప్పుడు పై విశ్లేషణం అవసరమైంది సుబ్బరాజుగారివర్గం మాత్రం అవకాశవాదంగా చేరిందికాదు. వీరి చేరికనుగూర్చి 'జమీన్‌రైతు' ఆగస్టులోనే వార్త యిచ్చింది. కాని ఆ చేరిక యస్తన్నరకు వాయిదాపడిందంటే మరికొంతకాలం రాజకీయ పరిణామాలను గూర్చి వేచిచూద్దామనే అభిప్రాయంతో కావచ్చు ఈ మూడుమాసాల్లో పార్టీల స్థితి మరీ దిగజారిపోయింది అర్స్ కాంగ్రెస్ చరణ్‌సింగ్‌కు తోక అయింది: తన అస్తిత్వాన్నే కోల్పోయింది: భవిష్యత్తును అంధకారం చేసుకొన్నది జనతా, లోక్‌దళ్ స్థితి అంతంతమాత్రంగానేవుంది. స్థిరంగా, ప్రజాదరణను పొందుతున్నది ఇందిరాకాంగ్రెస్ ఒక్కటే. అందువల్లనే ఈవర్గంఆపార్టీలో చేరివుంటుంది. వ్యక్తిగత్వాల కోసం చేరింకామకాబట్టి, అవకాశవాదపు అపవాదును వీరికి అంటగట్టడానికిలేదు

సుబ్బరాజుగారి వర్గం జనతా దిరినప్పుడు ఏ పక్షమూ వహించలేదు ఒక ప్రత్యేక వర్గంగానే వుంది. ఈ వర్గంలో నీలం సంజీవరెడ్డిగారి అల్లుడు రామభూపాలరెడ్డి శ్రీమతి రొద్దం నేని ఇందిర, ఇ అయ్యపరెడ్డి ప్రభృతులున్నారు సంజీవరెడ్డిగారి సలహా, ఆదేశంలేందే వీరు ఇం కాం లో ప్రవేశించి వుంటారని ఎవ్వరూ అనుకోవడంలేదు. వీరు మొదట ఇం కాం లో చేరాలనుకొని, వాయిదా వేసుకోవడానికి కారణం సంజీవరెడ్డిగారి సలహామేరకు అన్నడనుకోవడం జరిగింది. ఏమైతేనేమి, దేశంలో ఇందిరా కాంగ్రెస్ అగ్రపార్టీగా అందరి గుర్తింపుకు వచ్చిందనుకోవాలి.

—కొరవ 7వ పేజీ



10 తేది నెల్లూరు బహిరంగసభలో శ్రీమతి ఇందిరాగాంధీ ఉపన్యసిస్తున్నారు; రెవిన్యూమంత్రి జనార్దనరెడ్డి ఆమె ప్రసంగాన్ని తెలుగు చేస్తున్నారు. (ఫోటో : సురేంద్రబాబు)

ఉత్తరాది రాష్ట్రాల్లో ఇందిరాగాంధీకే అనుకూలంగా ఉంది!

ఎన్నికల సమరానికి రంగం సిద్ధమైంది. నాయకుల సుడిగాలి పర్యటనలు, ఉపన్యాసాల పరంపరలు, గోడలమీద చెమటపుట్టించే రాతలు, బర్రబుర్రున తిరిగేకార్లు, వాటిమీద రెపరెపలాడే జెండాలు.... ఈ ప్రచారార్భాటాలతో ఓటర్లు గందరగోళంలోపడిపోతున్నారు. ఎవరికన్న ఎవరు తక్కువ ప్రచారకారులో తేల్చుకోలేక తికమక పడిపోతున్నారు.

పోటీచేస్తున్న పార్టీల నాయకులందరూ సహజంగా - గెలుపు మాదేనని మైకెత్తి అంటున్నారు. రాజకీయపండితులు గెలుపు ఓటములను బేరీజు వేస్తున్నారు. దిన పత్రికలు గత ఎన్నికల పరిశీలనబట్టి ఈ

> ఎన్నికల ముచ్చట్లు

ఎన్నికలలో విజయావకాశాలను ఊహించి వ్యాసాలుగా ప్రకటిస్తున్నాయి.

అందరు చెప్పేదీ ఒకటే. ఇందిరాగాంధీకి అనూహ్యమైన బలం చేకూరుతున్నదన్నది అందరూ చెప్తున్నమాట. అయితే ఆమె ప్రభుత్వం స్థాపిస్తుందని ఎవ్వరూ ధైర్యంగాచెప్పలేకున్నారు. అంత గట్టి నమ్మకం ఎవ్వరిలోనూలేదు. అయితే పరిస్థితి ఈ సారి ఆమెకు అనుకూలంగావచ్చు.

అయితే పరిస్థితి దేశమంతటా ఒక్కటిగా లేదు. రాష్ట్రానికి, రాష్ట్రానికి స్పష్టమైన తేడాలు, భేదాలు వున్నాయి అందువల్ల ఏ రాష్ట్రానికి ఆరాష్ట్రాన్ని విడివిడిగా పరిశీలించి పరామర్శించుకుందాం

అన్నిరాష్ట్రాలకూ-ఒక్క కేరళ మినహా-సమానంగా వున్న విషయం ఇందిరా కాంగ్రెస్ బలం. ఆయా రాష్ట్రాలలో బలమైన పార్టీలు ఇందిరా కాంగ్రెస్‌నే తమ శత్రువుగా పరిగణిస్తున్నాయి కాశ్మీరంనుంచి కన్యాకుమారిదాకా, బొంబాయినుంచి కలకత్తా వరకు ఇదే పరిస్థితి. దానిలో రెండు అభిప్రాయాలకు తావులేదు అవ [illegible]

దేశ రాజకీయాలలో ఉత్తర ప్రదేశకు విశిష్టమైన స్థానంవుంది. ఇందిరా కాంగ్రెస్, జనతా, లోక్‌దళ్- ఈమూడు ప్రధాన రాజకీయ పార్టీల అధ్యక్షులు- ఇందిరాగాంధి, చంద్రశేఖర్, చరణ్‌సింగ్-ముగ్గురూ ఈ రాష్ట్రానికి చెందినవారు కావడం, పార్లమెంట్‌కు దాదాపు ఎనభైమంది సభ్యులను పంపే పెద్ద రాష్ట్రం కావడం దీని ప్రత్యేకత.

1977 ఎన్నికలలో ఈ రాష్ట్రీయులు ఇందిరాగాంధీని, ఆమెపార్టీని పూర్తిగా తిరస్కరించారు. కాని ఈసారి పరిస్థితి అందుకు తారుమారు కాకపోయినా, ఆ జోరతలో మాత్రం లేదు, జనతా ప్రభుత్వం విఫలంకావడం, చరణ్‌సింగ్ పార్టీఫిరాయింపులు ఇవన్నీ జనతా నాయకులపట్ల ప్రజలకు ఏవగింపుకలిగించాయి. ఆ ఏవగింపు వారిని ఇందిరాగాంధీ వైపు మొగ్గుచూపేటట్లు చేసింది.

ఇక్కడ హరిజనులు 18 శాతం, ముస్లింలు 17 శాతం వున్నారు. ఈసారి జగ్జీవన్‌రాం ప్రభావం వల్ల హరిజనుల ఓట్లలో చీలిక రావచ్చుగాని, జనతా ప్రభుత్వ కాలంలో చెలరేగిన మతకల్లోలాల మూలంగా, ఇమాం బుఖారీ బలంవల్ల ముస్లిం ఓట్లన్నీ-కనీసం అధిక శాతం ఇం. కాం. కే పడవచ్చు. మూడవ వంతు సీట్లు ఆమె పార్టీకి రావచ్చునని అనుకుంటున్నారు.

చరణ్‌సింగ్‌కు ఈ రాష్ట్రంలో విపరీతమైన పలుకుబడి వుంది. జాట్, జాహిరి వంటి వెనుకబడిన తరగతులకు చెందిన ఓటర్లు అధికభాగం లోక్‌దళ్‌ను సమర్థిస్తారు. అందువల్ల ఈ రాష్ట్రంలో రెండో స్థానం లోక్‌దళ్‌ది.

ఇక జనతా-వీరికివున్న ఒకేఒక అనుకూలం-జనసంఘం కార్యకర్తల బలం. దీనితో ఏమాత్రం సీట్లు పొందగలరో ఇప్పుడే చెప్పలేం.

బీహార్‌లో కులతత్వం

ఉత్తరప్రదేశ్ తర్వాత ఎక్కువస్థానాలు (54) వున్న రాష్ట్రం బీహార్. జనతా

—కొరవ 10 వ పేజీలో

అస్సాంలో ఎన్నికలులేకనే పార్లమెంటుఏర్పడుతుందా?

అస్సాంలో ఎన్నికలు జరుగా జరగవు. జరగనున్న లోక్‌సభ సమావేశం కావడానికి ఆటంకం ఏమీ వుండదట. అస్సాంలో పేచీ 'పరదేశీ'యులమీదనే. స్థానిక అస్సామీ భాషీయులకు పైనుంచి వచ్చిన బంగాళీ భాషీయులకు (ఇందులో బాంగ్లాదేశ్ నుంచి వచ్చినవారూ వున్నారు) తకరార్ వచ్చింది. కొన్ని సంవత్సరాల క్రితం దేశీ-పరదేశీ వివాదంరేగి, విధ్వంసకాండ జరిగి, తాత్కాలికంగా పరిస్థితి చల్లబడింది కాని, 'పరదేశీ'లరాకడ ఎక్కువై జనాభాలో 77 శాతం వరకు వారి సంఖ్య పెరిగింది 'పరదేశీ'లను పంపించివేయవలెనని సంకల్పించారు గాని పంపించే మార్గాలు గోచరం కావడంలేదట ముఖాన 'పరదేశీ' అని వ్రాసివుండదుగదా! ఆ విధంగా వారిని గుర్తించే ఉపాయం మరేదీ లేదుగదా!-ఇదే రభస.

ఇదంతా కలిమికి సమస్య. అభివృద్ధి సమస్య. అభివృద్ధి జరిగితే, అందరికీ అన్నోదకాలు, ఆశ్రయాలు వుంటవి. పుష్కలంగా లేనందువ కలిమికొరకై అంధ్రుల మార్గం -ముఖ్యంగా మహారాష్ట్ర సీమలో- ఆదర్శప్రాయం. అక్కడి జనంలో వీరు విలీనమైనారు. ప్రత్యేకభాషా సమస్యలేదు, అల్పసంఖ్యాక సమస్య అసలేలేదు. ఒక ప్రాంతంవారు ఇంకో ప్రాంతానికి జీవనం కోసం వెళ్ళినపుడు, ఆ ప్రాంతంలో నివసిస్తూ, ఆ ప్రాంతంలోని సరిసమాన కుటుంబాలనుంచి వివాహాలు చేసుకుని స్థిరపడితే, పైవారి భాగ్యోదయం స్థానికులకు చెందక తప్పదు కలహాలకు కారణముండదు

• • •

మరాఠ్వాడలో చిచ్చు రేగింది. ఈ సారి తీవ్రరూపం దాల్చి అశాంతియుతంగా పరిణమించింది. సత్యాగ్రహం పరిమితమైన మార్గంలో నడిచింది వివేకంతో ఆ పరిస్థితిని మహారాష్ట్ర ప్రభుత్వంవారు, విశ్వవిద్యాలయం వారూ ఎదుర్కొనివుంటే అల్లరులు జరిగేవికావు, కాల్పులూ జరిగేవికావు ఒక పనివాడి ప్రాణం రక్షింపబడేది.

> చుండి జగన్నాథం

ఢిల్లీలోని కొత్త విశ్వవిద్యాలయానికి జ. నెహ్రూపేరు పెట్టగాలేనిది, మరాఠ్వాడా లోని విద్యాసంస్థ బాబాసాహెబ్ (అంబేద్కర్) పేరు పెట్టితే, మిన్ను విరిగి మన్నుమీద పడేనా! జ్ఞానలవంలేమి, దూరదృష్టి కొంచమైనా లేకపోవడం కొంప ముంచినవి.

దేశానికేదో భయంకరమైన, మహోదాత్తకరమైన దౌర్భాగ్యం పట్టి పీడిస్తున్నది ఈ పరిస్థితిని అరికట్టలేకపోతే, ఈ దేశంలో ఇక ఎవరికీ నెమ్మది వుండదు.

° ° °

All Negroes are blacks, but all blacks are not Negroes- నీగ్రోలందరూ నల్లటివారు, కాని, నల్లటి వారందరూ నీగ్రోలుకారు అట్లే, అనేక మంది హిందువులున్నప్పటికీ, [illegible] వారు విలక్షణమైన రాజకీయ, సామాజిక కోవలకు చెందినవారైవున్నారు. అఖిల భారతీస్థాయిలో వీరికి ఒక అద్వైత [illegible] వున్నది. దాని అర్థయుత [illegible] ఈ మహారాష్ట్రంలో మన రాష్ట్రి [illegible] నగరంలో జరిగింది మతిమంతి [illegible] గట్టినే గట్టిదు వీరికి

అదే సమయంలో అనగరంలోనే మరొక దృశ్యం కనిపించింది [illegible] ప్రభుత్వంలో కెమ్మెలా మైదానంలో అనేకమంది వీరమరణం పొందినవారు-వారి సంస్మరణకై మొహర్రం పండుగ [illegible] జరుపుతూ ఒక పెద్ద [illegible] ముస్లిములు పాల్గొన్నారు.

ఇంకొకదృశ్యం [illegible] దేశమయంలో. జాగృతిపొందిన పౌరులను సమీకరించి, వారిలో స్వశక్తిని పెంపొందించి, ఎన్నికలలో తమకర్తవ్యాన్ని పాలింపేటట్లు చేయవలెనని సంకల్పించిన సర్వోదయ, రాడికల్ హ్యూమనిస్ట్, హిందూ స్వాభిమాన్, ఛాత్రవాహిని, మేధావివర్గానికి చెందిన స్వతంత్ర అభ్యర్థులు [illegible] పోటర్లు [illegible] ఉద్యమాన్ని నిర్మాణం చేస్తున్నారు అందులో ఒకభాగమే నగరంలోని గాంధీ స్మారకనిధిలో సమావేశమైన ప్రజాసేవకులందరు తలపెట్టిన కార్యక్రమం.

° ° °

ప్రజల తలావసస్యాకి [illegible]

—కొరవ 10 వ పేజీకి

జ్యూస్ మిక్సర్లు కమ్ గ్రైండర్లు

సుమిత్ మిక్సర్లు

మెకామ్ మిక్సర్లు

ఎస్మార్ మిక్సర్లు

మీనూ మిక్సర్లు

ఎలైట్ మిక్సర్లు

ఆథరైజ్డ్ డీలర్లు

బాబు ఎలక్ట్రానిక్స్

కాపువీధి - నెల్లూరు

ఫోన్: 1212.

నేటి సామాజిక పరిస్థితుల్లో ఈ వైఫల్యం అనివార్యమే!

నెల్లూరుజిల్లాలో సహకార సంయుక్త వ్యవసాయ క్షేత్రాల స్థితిగతులనుగూర్చి ఐదువారాలుగా మేము చేస్తున్న పరిశీలనకు సంబంధించి పాఠకుల ప్రశంసా పరంపరల మాట అటుంచి, ఇది కొద్దిమందిలో- చాలా కొద్దిమందిలో- కొన్ని అపోహలను కలిగించినట్లు తెలుస్తూంది. మేము ఈ సహకార వ్యవసాయ క్షేత్రాల ఏర్పాటునే వ్యతిరేకిస్తున్నామని, విమర్శిస్తున్నామని కొంత మంది అభిప్రాయపడుతున్నట్లున్నారు హరిజన గిరిజనాది బడుగు వర్గాలను ప్రభుత్వం ఉద్ధరించ డానికి కంకణంకట్టుకొంటే, మేమేదో అడ్డుపుల్ల వేయచూస్తున్నామని మరికొందరు భావిస్తున్నట్లున్నారు

కానీ మా ఉద్దేశం అదికాదు; మా ప్రయత్నమూ అదికాదు. సహకార వ్యవసాయ క్షేత్రాల ఏర్పాటు, తద్వారా హరిజన గిరిజనులకు కాస్తంత చేయూతనివ్వడం మంచిదేనని; అది ప్రస్తుత సామాజిక పరిస్థితుల్లో తప్పక జరగాల్సిన కార్యక్రమమని మేము భావిస్తున్నాము; అందుకు ప్రభుత్వాన్ని అభినందించాము కూడా. సమాజంలోని మౌలికంగా వున్న ఆర్థిక అసమానతలను తొలగించకుండా, ఈ పైపూతలవల్ల పేదసాదలకు శాశ్వతమైన మేలు జరగదని; దీనివల్ల సమాజ మౌలికస్వభావం మారదని మేము చెపుతున్నాము. అయితే వ్యవస్థలో రావలసిన మార్పుకోసం, సమసమాజ నిర్మాణం కోసం ఇప్పట్నుంచీ చేయవలసిన [illegible] కానీ, ఈలోగా పేదసాదలకు తాత్కాలికమైన ఉపశమనానికి ఇవి కూడదని అనలేము ఆ దృష్టితో ఈ సహకార వ్యవసాయక్షేత్రాలను ఆమోదించక తప్పదు.

> నెల్లూరుజిల్లాలో సహకార వ్యవసాయ క్షేత్రాలు-6

అంతేకాదు; సహకార వ్యవసాయ క్షేత్రాలకు కోట్ల రూపాయలు వెచ్చించడాన్నికూడా మేము వ్యతిరేకించడంలేదు. ఆ సంఘాలకు చెందినవారి జీవనోపాధికి వివిధ పథకాలను అమలుచేయడం, వారి వ్యవసాయం సుగమం సులభం కావడానికి ప్రభుత్వం సహాయం అందించడంకూడా తప్పని మేము అనడంలేదు. వాటి అమల్లో [illegible]

కొంతభాగం దుర్వినియోగం కాగా, మరి కొంత [illegible] ఎవరి [illegible] ఇంత పెంగునిచ్చి, ఇన్ని విధనవ్యయం చేస్తున్నారు అనుకొంటామో, వారింకా చీకటి గుహల్లో కడగండ్ల బ్రతుకులే గడుపుతున్నారని; ఈ పథకాల [illegible] మధ్యవర్తులు, అధికారులు మాత్రమేనని మా ఆరోపణ, అసలైన ఈ విధంగా జరగడానికి కారణం [illegible] సమాజంలో ఇటువంటి అభ్యుదయ పథకాల వైఫల్యం అనివార్యమన్నది చారిత్రక సత్యం [illegible] విధానం తనకు భిన్నమైన తన ప్రయోజనాలను దెబ్బతీసే వ్యవస్థను మొలకెత్తడానికైనా ఎప్పుడూ అవకాశమివ్వదు. అటువంటి ప్రయత్నం ఎక్కడా జరగకుండా చూడడమన్నది దాని ప్రధాన కర్తవ్యం. ఎక్కడైనా ఒకటీ అరా జరిగినా, దాన్నికూడా తనస్వలాభానికి స్వప్రయోజనానికి వినియోగించుకోగల [illegible] తనకాయుకట్టుగా

—కొరవ 8 వ పేజీలో

అస్సాం పరిణామం

అస్సాంలో ఎన్నికలు వాయిదా వేయడం; రాష్ట్రపతి పాలన విధించడం తప్పనిసరి అయ్యాయి. ఐతే ఇవేవీ ఆ రాష్ట్రాన్ని వేధిస్తున్న సమస్యలకు శాశ్వత పరిష్కార మార్గాలు కాలేవన్నది కూడా వాస్తవమే.

అస్సాం సమస్య జటిలమైంది; స్వల్ప వ్యవధిలో పరిష్కరించడం వీలుపడదనిపిస్తున్నది. తమ రాష్ట్రంలో దాదాపు నాలుగు లక్షలమంది 'విదేశీయులు' ఓటర్లుగా నమోదయి వున్నారని వారిని ఓటర్ల జాబితానుండి తొలగించనిదే లోక్‌సభ ఎన్నికలు జరగడానికి వీలు లేదని అస్సామీయుల ఉద్యమం లేవదీశారు. కారణం ఏదైతేనేమి, ఆ ఉద్యమం క్రమక్రమంగా ఉధృతమైంది; కడకు అభ్యర్థులను నామినేషన్లు దాఖలు చేయకుండా నిర్బంధించే స్థాయికి చేరుకున్నది. రాష్ట్రంలోని మొత్తం 14 లోక్‌సభ స్థానాలకుగాను నాల్గింటిలో మాత్రమే అభ్యర్థులు తమ నామినేషన్లు దాఖలు చేసుకోగల్గారు. ఆ నాల్గు స్థానాలకు మాత్రమే ఇప్పుడు ఎన్నికలు జరపడానికి; మిగతా పదిస్థానాల ఎన్నికలు వాయిదా వేయడానికి ఎన్నికల కమీషన్ నిర్ణయించింది.

నిజానికి ఈ సమస్య ఈనాటిదికాదు; ఒకనాటితో తేలేదీ కాదు. అస్సాం రాష్ట్రంలోకి తేయాకు తోటల కార్మికులుగానో, మరొక జీవనోపాధికోసమో ఇతర రాష్ట్రాలనుండి- ముఖ్యంగా తూర్పు బెంగాల్‌నుండి- జనం వలస రావడమన్నది దాదాపు వందసంవత్సరాలుగా జరుగుతూవుంది. ఈ 'విదేశీయుల' వలసవల్ల తమ భాష [illegible] ప్రమాదంలో పడుతున్నాయన్న ఆందోళన అస్సామీయుల్లో చాలాకాలంగా వుంది. అది [illegible] ఈ లోక్‌సభ ఎన్నికల రావడంతో ఈ ఆందోళన ఉద్యమరూపం ధరించి, రాష్ట్రమంతా వ్యాపించింది. ఐతే దీని వెనుక కొన్ని రాజకీయపార్టీలు, కొన్ని ఇతరేతర శక్తులు ఉన్నాయనీ, వారివల్లే ఇది యింత ఉధృతం [illegible] అది నిజమే కావచ్చుగానీ, దానితోపాటు ఈ ఉద్యమం వెలుగులోకి తెచ్చిన సమస్యను కూడా ఎవరూ కాదనలేరు.

రాష్ట్రంలోని మొత్తం నియోజక వర్గాలలోని ఓటర్ల జాబితాపైన కింతలా 17 వేల అభ్యంతరాలు దాఖలయ్యాయంటే, ఈ సమస్య ఎంత జటిలమైందో, ఎంతగా ఘనీభవించిందో ఊహించుకోవచ్చు. పైగా ఇది కేవలం [illegible] కాదు; ఎన్నికలంతే పరిమితమైన విషయమూ కాదు. అంతకంటే లోతుగా, అస్సామీయుల జీవన పరిస్థితుల మూలాల్లోకి [illegible] వున్న సమస్యకిది. ఇప్పుడుకాకపోతే, మరికొన్నాళ్ళకైనా ఓటర్ల జాబితాను సవరించడం, ఎన్నికలు జరపడం తప్పనిసరే. ఆ విధంగా కొన్ని లక్షల మంది అస్సాం నివాసులమీద 'విదేశీయుల'నే ముద్రను వెయ్యకతప్పనిసరే.

అయితే అటు తర్వాత ఆ 'విదేశీయుల' పరిస్థితి ఏమిటి? వారికి అస్సాం రాష్ట్రంలో వున్న ప్రతిపత్తి ఏమిటి? వారి పౌరసత్వపుస్థాయి ఏమిటి? తరతరాలుగా ఆ రాష్ట్రంలో స్థిరనివాస మేర్పరచుకున్నవారి సామాజిక స్థితిగతులేమిటి? [illegible] వారి భవిష్యత్తేమిటి? ఇవన్నీ ఆ రాష్ట్రాన్ని వేధించబోయే చిక్కుసమస్యలు కాగలవు.

ఇదంతా ఆలోచిస్తే, అసలు [illegible] రాష్ట్రానికే విధానాన్ని తిరగదోడవలసి వుంటుందేమోననిపిస్తుంది. ఏమైనా, ఈ సమస్యకు కేంద్ర ప్రభుత్వం శాశ్వతమైన పరిష్కారం రూపొందించడం, దాన్ని వీలైనంత త్వరగా అమలుజరిపి, అస్సామీయుల ఆందోళనను పరిష్కరించడం అవసరం. దీన్ని కేవలం ఎన్నికల సమస్యగానే చూడకుండా, ప్రజాసమస్యగా పరిగణించి శాశ్వతమైన పరిష్కారమార్గం అన్వేషించడం ప్రధానకర్తవ్యం. *

జనవాణి

గురుగింజ

రాజకీయాలు వ్యక్తిని ఎంతగా పతనం చేస్తాయో మన మాజీ ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావును చూస్తే అర్థం అవుతుంది. ఆయన ఇందిరాగాంధీ పద్ధతులను, పరిపాలనను నీచంగా విమర్శిస్తూ, ప్రజాస్వామ్యం గురించి చెప్పడం చూస్తుంటే గురుగింజ సామెత గుర్తుకొస్తుంది. తన పాలనలో విప్లవ రచయితలను, మేధావులను జైళ్ళలో కుక్కిన సంగతి, ఆయన మరచిపోయినట్లున్నారు. ఇదీ మన నాయకుల ప్రజాస్వామ్యం.

కరీంనగర్ —రాఘవేంద్రరావు

గోడలమీద రాతలు

ఎన్నికలొస్తున్నాయంటే ఏ సామాన్య గృహస్థుడైనా ముందుగా భయపడేది తన ఇంటిగోడలగురించే. పదుగకో పద్నా ళ్ళకో ముచ్చటపడి తెల్లగా సున్నంవేయించు కొన్నగోడలన్నింటినీ ఎన్నికల చెత్తరాతలతో నింపివేయడం చూస్తుంటే ఎవరికైనా కడుపుమంటకమానదు. క్రితంసారి ఎన్నికలప్పుడు వ్రాసినరాతలు, బూతులు ఇంకా అట్లేవున్నాయి. మన గోడలజోలికి అప్పుడే ఎన్నికలొచ్చేశాయి. అభ్యర్థుల

—కొరవ 7 వ పేజీలో

మేము-మీరు

పుత్తూరు వైద్యం

పుత్తూరు వైద్యం అశాస్త్రీయమైనా ప్రమాదరహితమని (డిసెంబరు 7) కొందరు మిత్రులు వ్రాసిన జాబులు చదివాను. ఈ వైద్యంవల్ల ఎంతమందికి హాని కలుగుతుందో తెలుసుకోగోరేవారు మద్రాసు, రాయవెల్లూరు, తిరుపతి జనరల్ ఆస్పత్రులలో విచారిస్తే తెలుస్తుంది. వెల్లూరు పెద్దాస్పత్రికిహూడా రెండునెలలలో ఇటువంటివి అరుకేసులు వచ్చాయి.

పుత్తూరువైద్యంధనాపేక్షతో చేస్తున్నదా, సేవాఅన్న మీమాంస అప్రస్తుతం. ఇది అనాగరికమైన వైద్యమనే సత్యాన్ని తెలియజేయ వలసిన బాధ్యత ఎక్కువగావుంది. పుత్తూరు వైద్యంలో కాళ్ళు, చేతులు పాడు చేసుకొని మద్రాసువంటి నగరాలలో పేవలు వేసి బిచ్చమెత్తుకొనే అభాగ్యులెందరో వున్నారు. మన జిల్లాలో వాళ్ళు ఈ విధ

—కొరవ 7 వ పేజీలో



పెండ్లిండ్లు

తరా

వెన్నెలకంటి

నిరుపమాన దేశభక్తుడు, ప్రథమ శ్రేణి స్వాతంత్ర్య యోధుడు, యోధులపాలిటి దైవము, ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో పార్లమెంటరీ కార్యదర్శిగా అధికారాన్ని కూడా స్వల్పకాలం రుచిచూచిన నిరాడంబరుడు, జిల్లాలో కాంగ్రెస్ కురువృద్ధుడు సేవాత్యాగభూషణ శ్రీ వెన్నెలకంటి రాఘవయ్య తన మనవడు కుమారుడు అశోక్‌కు; రాపేపల్లి శ్రీ ఎల్. వి. మనోహరరావు కుమార్తె లలితతో 6 తేది విజయవాడ నిమ్మగడ్డవారి కళ్యాణనిలయంలో వివాహం జరిపి, 7 తేది ఇక్కడ నెల్లూరీయులకు ఉపాహారవిందు చేశారు.

తిక్కవరపు–రేబాల

సాహిత్యపోషకుడుగా దాతగా, తన కీర్తిని శాశ్వతీకరించుకొన్న స్వర్గీయ తిక్కవరపు రామరెడ్డిగారి కుమారుడు 'వచన పద్య' లనే దుడ్డుకర్రతో పద్యాల నడుములు విరగగొట్టిన' సాహసికుడైన భావకవి, సంచలనం కల్గించిన పత్రికాధిపతుడు 'పఠాభి' తమ్ముడు డాక్టర్ గోపాలరెడ్డిగారి దావమరది శ్రీ తిక్కవరపు శివకుమార్‌రెడ్డి కుమారుడు ప్రద్యుమ్నకుమార్‌కు–

రాజకీయాలలో అర్హతకు తగిన పదవులు అందుకోలేకపోయిన మృదుభాషి, సంస్కార చక్రవర్తి, శాసనసభ మాజీ స్పీకరు శ్రీ రేబాల దశరథరామరెడ్డిగారి మనుమరాలు; తెలుగు వెలుగు, వరదు దుడుకులెరుగని ఆజాతశత్రువుడైన వదాన్యుల రేబాల పెద్దమనిషి శ్రీ రేబాల సుందరరామరెడ్డి కుమార్తె రాధికకు–

20 తేది ఉదయం శ్రీ కస్తూరిదేవి విద్యాలయంలో పరిణయం జరిగింది.

'సర్వోదయ' పెండ్లి

వ్యాపార ధురీణుడు, జిల్లా ఛేంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు, సర్వోదయ

–కొరవ 10వ పేజీలో

మాసీ ఫెర్గూసన్ ట్రాక్టర్లు
టాటా డీసెల్ వెహికల్స్
ఎన్‌ఫీల్డ్ మోటార్ సైకిల్స్

ఒనర్లయిన మా ఖాతాదారులకు
సంతోషకరమైన వార్త!

మా సువిశాలమైన వర్కుషాపులో
క్రొత్తగా తెప్పించబడిన మెషినరీతో
నిపుణులైన పనివారిచే
మీ వెహికల్స్ రిపేర్లను
చేయించుకో ప్రార్థన.

కారు సర్వీసింగ్ కూడా కలదు.

Perfectness & Reliability is
our Speciality.

మీ రాకను అభిలషించు

యం. జి. బ్రదర్స్

ఆటోమొబైల్ ఇంజనీర్స్ మరియు డీలర్స్

దర్గామిట్ట – నెల్లూరు-3

ఫోన్స్ : 306 అండ్ 2252

TEL : AUTOSERVIS

–డీలర్లు–

మాసీ ఫెర్గుసన్ ట్రాక్టర్సు, టాటా డీసెల్ వెహికల్స్,
ఎన్‌ఫీల్డు మోటార్ సైకిల్స్, అంకో బ్యాటరీలు.

నిరుద్యోగం, అనారోగ్యం, నిరుపేదరికంతో బాధపడేవారికికాదు–

దొంగ వ్యాపారులు స్మగ్లర్లు ధనికులకే ప్రాథమిక హక్కులు!

"ఈదేశంలో ప్రాథమిక హక్కులు ధనవంతులకు, దొంగవ్యాపారులకు, స్మగ్లర్లకుతప్ప, సామాన్యపౌరులకు ఏమాత్రం ఉపయోగపడడంలేదు. నిత్య నిరుద్యోగంతో, అనారోగ్యంతో, పేదరికంతో బాధపడేవారికి ప్రాథమిక హక్కులు నిష్ప్రయోజనం, నిరర్థకమవుతున్నాయి. ఈ ముప్పయ్యేళ్ళలో ప్రాథమికహక్కుల కోసం న్యాయస్థానాలకు వెళ్ళినవారు ఎవరు, ఎంతమంది అన్నది పరిశీలిస్తే అవి కొద్దిమంది స్వప్రయోజనాలకు మాత్రమే ఉపయోగపడ్తున్నాయని; సద్వినియోగంకంటే దుర్వినియోగం ఎక్కువగా అవుతున్నాయని స్పష్టమవుతూంది".

—ఈమాటలు మామూలువో కావు లేక ప్రతిపక్ష నాయకుడివీకావు. రాజ్యాంగం నిర్దేశించిన ప్రాథమిక హక్కులకు భంగం వాటిల్లినప్పుడంతా, వాట్ని పరిరక్షించే గురుతరబాధ్యతగల్గిన న్యాయమూర్తి పలికిన పలుకులివి. ఆలోచించడం అనారోగ్యకరమనుకునేవారికి, పదవి రాజకీయాలు తప్ప మరేవీ పనికిరావనుకొనేవారికి వీటి అర్థం అవసరంలేకపోవచ్చు కానీ సమకాలీన సమాజాన్ని శాస్త్రీయదృష్టితో అవగాహనచేసుకుని, సామాజిక సమస్యల మౌలికస్వరూపాలకు చైతన్యవంతమైన ప్రగతిశీల కార్యదక్షతతో స్పందించే బుద్ధిజీవులకిది ఆలోచనాప్రేరకం. అటువంటి మేధావుల వేదికగా నెల్లూరులో నెలకొనిన 'అభ్యుదయవేదిక'ను 8 తేది టౌనుహాల్లో ప్రారంభిస్తూ, ఆం.ప్ర. హైకోర్టు న్యాయమూర్తి శ్రీ ఆమంచర్ల గంగాధరరావు ప్రాథమిక హక్కుల్నిగూర్చి నేటి పరిస్థితుల్లో వాటి ప్రయోజనాన్నిగూర్చి చక్కగా వాస్తవికదృష్టితో విశ్లేషించారు.

మేధావులుగా చలామణి అవుతున్న వార్ని గంగాధరరావుగారు ఊర్కే వదలిపెట్టలేదు. ఈదేశంలో చదువుకొన్నవారెవరైనావుంటే వాళ్ళు చదువురానివాళ్ళేనని, చదువులేనివారెవరైనావుంటే వాళ్ళు చదువుకొన్నవారేనని ఆయనన్నమాట పైకి తమాషాగావుంటే వుండవచ్చుగాని, ఆలోచిస్తే అందులోని ఆవేదన అర్థమవుతుంది అయనే అన్నారు. చదువుకొన్న వాళ్ళు తమకర్తవ్యాన్ని ఎంతవరకు నిర్వర్తించారన్నది ఆలోచిస్తే బాధకల్గుతుం" దని అన్నారు.

అందుకు ఉదాహరణంగా ఆయన కొన్ని ప్రశ్నలువేశారు. ఈ దేశంలో కోట్లాది నిరుపేదల ఈతిబాధలు ఏమాత్రం పరిష్కరించకుండా, అధికారాన్ని కొందరు స్వార్థపరులు హస్తగతంచేసుకొని లాభపడుతుంటే మేధావులు ఏమిచేశారు? కనీసం తమ నిరసనవైనా వ్యక్తం చేయగల్గారా? రాజకీయాల్లో అవినీతి పెరిగిపోతుంటే, పార్టీ ఫిరాయింపులు మితిమీరి పోతుంటే, చదువుకున్న వాళ్ళు ఎప్పుడైనా దాన్ని గూర్చి ఆలోచించారా? అవినీతి, లంచగొండితనం జీవనవిధానంగా మారిపోతుంటే, ఎవరైనా బుద్ధిజీవులు పట్టించుకున్నారా? ప్రాథమిక హక్కులకు నిత్యం దెబ్బ తీస్తుండడం చూస్తూనేవున్నా, వాట్ని గూర్చి ఏనాడైనా ఆలోచించారా? ఇది బుద్ధిజీవులకందరికీ తలవంపులుకాదా?– అని అడిగారు గంగాధరరావుగారు.

కడకు భావస్వాతంత్ర్యం కూడా ఎట్లా హరించుకు పోతుందో స్వానుభవంతో ఉదహరించారు. వల్లభభాయ్ పటేల్‌ను గూర్చి ఆకాశవాణిలో మాట్లాడ్డానికి వెళ్ళాడట ఆయన. పటేల్ వ్యక్తిత్వంగూర్చి

> నెల్లూరు సభలో
> న్యాయమూర్తి
> ఆమంచర్ల
> గంగాధరరావు

చెప్తూ అట్లాంటి నాయకులు ఒకరిద్దరైనా వుంటే ఈ దేశం బాగుపడిపోదా?– అన్నారట ఆప్రసంగంలో. 'ఆకాశవాణి'యువారు ఆ వాక్యాన్ని తొలగించమన్నారట. అది తొలగిస్తే, ప్రసంగమే రికార్డు చెయ్యనని గంగాధరరావుగారు అనడంతో ఆ వాక్యంతో రికార్డింగు జరిగిందట. కానీ తర్వాత రేడియోలో ప్రసారం చేసేప్పుడు ఆ వాక్యం లేదట. ఒక హైకోర్టు జడ్జి భావస్వాతంత్ర్యానికే ఈ గతిపడ్తే ఇక సామాన్యుల మాటేమిటన్నారాయన.

చదువుకున్నవాళ్ళలో శాస్త్రీయ దృక్పథం లోపిస్తూందని అంటూ, స్వామీజీల బాబాల చుట్టూ చేరేది విద్యావంతులేనని, "మనం విద్యావంతులమని చెప్పుకోడానికి సిగ్గుపడాలి" అని గంగాధరరావుగారన్నారు. మేధావుల్లో శాస్త్రీయమైన, ప్రగతిశీలమైన దృక్పథం కల్గించడానికి 'అభ్యుదయ వేదిక' తోడ్పడాలని ఆయన ఆశించారు.

సభను అధ్యక్షించిన 'అభ్యుదయ వేదిక' అధ్యక్షుడు శ్రీ ఎం. పట్టాభిరామరెడ్డి ఈ నాటి పతనావస్థకు, దైన్యానికి కారణం ఎన్నడో చచ్చి కళ్ళు కంపు గొడ్తున్న ఫ్యూడల్ వ్యవస్థమీద ప్రజాస్వామ్యాన్ని నాటుపేసేగా వేయడమే నన్నారు. ఈ దేశంలో ప్రజాస్వామ్యం లాంఛన మాత్రమే అయింది కానీ, ఒక జీవనవిధానం కాలేదని; మేధావి వర్గంలోని నిర్లిప్తత, నిరసక్తతలేలందుకు కారణమని, అందువల్ల రాజకీయాలకు, రాజకీయవృత్తి వాదానికి తేడాలేకుండా పోయి, దేశభక్తులు పైతం రాజకీయవృత్తివాదులకు దాసోహం అన్నారని; తత్ఫలితంగా దేశంలో ప్రజాస్వామ్యానికి బదులు ధనస్వామ్యం నెలకొన్నదని; అధికారదాహం మితిమీరిన అవినీతిపరులు అన్నిరంగాల్లోనూ తమ పెత్తనాన్ని విస్తరింపచేసుకొంటూ పోతున్నారని; దాస్య మనస్తత్వాన్ని, అలసత్వమున్నవారికి ఏ రంగమూ పవిత్రంకాదని రుజువయిందని ఆయనన్నారు. మేధావి వర్గం ఆలస్యంగానైనా కళ్ళుతెరుచుకుని ఒళ్ళు విరుచుకొన్నదని; ఆ జాగృతిలోంచి, స్పందనలోంచిఆవిర్భవించిందే 'అభ్యుదయ వేదిక' అని ఆయన వివరించారు.

చివర్న రిజిష్ట్రర్ జిల్లాజడ్జి శ్రీ పి. బద్రిరాజు– మేధావులు సమస్యల మౌలికరూపాలను అర్థం చేసుకొని పరిష్కార మార్గం సూచించాలన్నారు.

గౌరవ కార్యదర్శి శ్రీ ఆర్. సత్యనారాయణ స్వాగతం, ప్రధాన కార్యదర్శి డాక్టర్ రమేష్‌కుమార్ నివేదిక మొదలు, చివర్న డాక్టర్ ప్రేమలత వందనాలదాకా– అంతా ఒక గంటలోపల– ఎంతో హుందాగానూ, ఆలోచనా ప్రేరకంగానూ జరిగింది; ఇటీవలి రోజుల్లో ఇంత బాగా జరిగిన సభ వేరొకటి లేదనిపించింది.

'అభ్యుదయవేదిక' ప్రారంభంబాగుంది. తర్వాత ఎట్లా వుండబోతుందో చూద్దాం!

సభలు – సమావేశాలు

లయన్స్ ప్రాంతీయ సమావేశం

"మీరు మూడు రూపాయల కళ్లద్దాలిచ్చి, ముప్పయిరూపాయల ప్రచారం చేసుకుంటార"ని లయన్స్ ప్రాంతీయ సమావేశంలో కుండ బద్దలు కొట్టినట్లు చెప్పడానికికూడా కొంతస్థాయి, హోదా ఉండాలి. శ్రీ ఆమంచర్ల గంగాధరరావు హైకోర్టు న్యాయమూర్తి కాబట్టి లయన్స్ సభలో ముఖద్వంసంగా మనస్సులోని మాట అనగల్గారు. మీరూ మేమూ అంటే, కుండసంగతి అటుంచి, ముందు మన ముక్కు బద్దలు కాకుండే చాలు!

9 తేది ఉదయం నుంచి సాయంత్రం దాకా టౌన్ హాల్లో జరిగిన లయన్స్ ప్రాంతీయ సమావేశంలో గంగాధరరావుగారి ప్రసంగం లయన్స్‌కెట్లా వుందిరో కానీ, మనబోట్లకు మాత్రం పసందుగా ఉండింది. సమావేశం చాలా ఆర్భాటంగా ఏర్పాటుచేశారు; ఖర్చుకూడా జాస్తిగానే అయినట్లుంది. ఐతే కొద్దిక్లబ్బులే పాల్గొన్నాయి. కనీసం జిల్లాలోని లయన్స్ క్లబ్బులన్నీ పాల్గొని వుంటవచ్చుకదా: అదీ జరగలేదు.

సభను డాక్టర్ మధుసూదనరావు స్వాగతించారు; లయన్స్ డెప్యూటీ గవర్నరు శ్రీ ఎ.వి. సుబ్బరామయ్య అధ్యక్షించారు.

—కొరవ 8 వ పేజీలో

ఫోన్ : 867

సంక్రాంతి వస్తూందండో!

ఈ శుభసందర్భంగా సరిక్రొత్త ఉడన్ మరియు స్టీలు ఫర్నిచరు.
కాశ్మీరు నవారు. సరసమైన ధరలకు సకాలంలో అందజేయగలము.
మా షాపుకు దయచేసి మీకు ఇష్టమైన ఫర్నిచరు పొందండి!

హూమ్ బ్యూటీ ఫర్నీచర్

ఎ. సి. బొమ్మవద్ద, ట్రంకురోడ్డు – నెల్లూరు

దేశంలో ప్రభుత్వమనేది ఒకటుందా?

జిల్లాలో ఇందిరా కాంగ్రెస్ ఎన్నికల ప్రచారానికి శ్రీమతి ఇందిరాగాంధీ శ్రీకారం చుట్టివెళ్ళింది. 10 తేదీ సాయంకాలం 5 గంటలనుంచి రాత్రి 10 వరకు, అటు కావలి మొదలు ఇటు సూళ్ళూరుపేటదాకా - మొత్తం ఐదు గంటల్లో ఆ చివరినుంచి ఈ కడదాకా. ఆమె పర్యటించింది. అసలా రోజు ఉదయం నుంచీ ఆమె నిర్విరామంగానే పర్యటిస్తోంది; దారిపొడవునా సభల్లో ఉపన్యసిస్తూనేఉంది. ఐనా అలసటఅన్నది ఆమె ముఖంలో ఛాయామాత్రంగా కూడా కనబడలేదు. విసుగు విరామమన్నది ఆమె నిఘంటువులోనే లేదేమోననిపించింది. పర్యటనంతా ముగిసి, రాత్రి ఇక మద్రాసు బయల్దేరబోతుండగా, అప్పుడు సూళ్ళూరుపేటలో పత్రికల వాళ్ళం కలుసుకోవాలని అంటే, మరొకరైతే "లేటైపోలేదా" అని వుండే వాళ్ళేమో: ఆమె మాత్రం చిరునవ్వుతో పలకరించి అన్నిటికీ ఓపిగ్గా సమాధానాలిచ్చింది.

ఇందిరాగాంధీ వెంట ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి, మంత్రులు శ్రీ జనార్దన రెడ్డి, శ్రీ నాదెండ్ల భాస్కరరావు వచ్చారు. తొలుత కావలిలో సభ. ఎమ్మెల్యే శ్రీ యానాదిరెడ్డి ఇందిరాగాంధీని శివాలయం తీసుకెళ్ళి పూజాపునస్కారాదులు జరిపించారు. తర్వాత సభ. పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు. విద్యుద్దీపాలంకరణంతో, స్వాగత తోరణాలతో సభాస్థలి ధగధగాయమానంగా ఉంది. జనం చుట్టుప్రక్కపల్లెలనుంచికూడా విపరీతంగా వచ్చారు. కావలికి [illegible] లోక [illegible] వుండింది. శ్రీ యానాదిరెడ్డి [illegible] ఇందిరాగాంధీకి [illegible] సమర్పించారు. తర్వాత స్వాగతించారు. ఇందిరాగాంధీ ముక్తసరిగా మాట్లాడింది. జనతా లోక్‌దళ్ పాలనను ఆమె విమర్శించింది. ముప్ఫయ్యేళ్ళలో కాంగ్రెస్ సాధించిన ప్రగతిఫలాలను ఈ రెండేళ్ళలో జనతా, లోక్‌దళ్ ప్రభుత్వాలు నాశనం చేశాయన్నది. ఆమె ఉపన్యాసాన్ని శ్రీ జనార్దనరెడ్డి తెలుగు చేశారు. ఇం.కాం. అభ్యర్థి శ్రీ పులి వెంకటరెడ్డికూడా మాట్లాడారు.

అక్కడ్నుంచి నెల్లూరు. నెల్లూరు స్వాగతాలంకరణలు ముఖ్యమంత్రి షష్టిపూర్తి ఉత్సవాన్ని గుర్తుకు తెచ్చాయి. దారిపొడవునా ట్యూబ్‌లైట్లు [illegible] కనుల పండుగ చేశాయి; పగలే వెన్నెల కురిపించాయి. దారికటు ఇటూ బారికేడ్లు కట్టించి [illegible] చేశారు. అడుగడుగునా స్వాగత తోరణాలు, అక్కడక్కడా ఆర్చీలతో టౌను పెళ్ళికళ వచ్చినట్లయింది.

దర్గామిట్టలో దర్గాంకర మైదానంలో బహిరంగసభ. ఇసుకవేస్తే రాలని జనం. ఆ మధ్యాహ్నం నుంచే టౌన్లో రద్దీ ఎక్కువైంది. పరిసర ప్రాంతాల నుంచి లారీల్లో బస్సుల్లో తిరునాళ్ళకులా వచ్చారు.

ఇందిరాగాంధీ సరిగ్గా 7 గంటలకు వచ్చింది. తొలుత [illegible] శ్రీ కె.వి. సుబ్బారెడ్డి స్వాగతించిన తర్వాత ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో 42 లోక్‌సభ స్థానాలూ తాము గెల్చుకోగలమని అన్నారు. ఐతేఅది అహంభావంతో చెప్తున్నమాటకాదు; ప్రజాభిప్రాయం గుర్తెరిగి చెప్తున్నమాట అని అన్నారు.

ఇందిరాగాంధీ - కేంద్రంలో సుస్థిరమైన ప్రభుత్వం ఉండాల్సిన అవసరాన్ని గుర్తు నొక్కి చెప్పింది. సుస్థిరమైన ప్రభుత్వం

> నెల్లూరు జిల్లా
> పర్యటనలో
> శ్రీమతి
> ఇందిరాగాంధీ

వుంటేనే దేశభద్రత సమైక్యత కాపాడబడ్తాయని: అప్పుడే దేశంలో ఆర్థిక సుస్థిరత, సమానత ఏర్పడ్తుందని ఆమెఅన్నారు. ముప్ఫయ్యేళ్ళలో కాంగ్రెస్ ప్రభుత్వం దేశాన్ని పోషించింది [illegible]. ఈ రెండున్నరేళ్ళలో జనతా, లోక్‌దళ్ ప్రభుత్వాలు ఆ దారికి అడ్డుకట్ట వేశాయని ఆమె విమర్శించారు. దేశంలోని వామపక్షాలు తమ విధానాలనే మరచిపోయి, స్వార్థపరులూ [illegible] అయిన జనతా, లోక్‌దళ్ ప్రభుత్వాన్ను సమర్థించాయని; అవసరం మార్చిన్నప్పుడు కేంద్రంలో సుస్థిర ప్రభుత్వం ఏర్పడ్డమే అవసరమని [illegible] మార్చిన [illegible] అన్నారు. ఉత్తరాదిరాష్ట్రాల్లో ఇప్పుడు అల్లర్లు పరిస్థితులు ఏర్పడ్డాయి; అసలు ప్రభుత్వమనేది ఒకటుందా అనిపించేట్టు తయారైంది దేశం. ఈ పరిస్థితినుంచి దేశాన్నికాపాడే బాధ్యత ప్రజలమీద వుంది అంటూ ఆమె, తాను నాయకత్వం కోరడంలేదని; దేశానికిప్పుడు నాయకులు కావాలని తాము ఆకాంక్షిస్తున్నామని అన్నారు. చివర్న 'హస్తం గుర్తుకే మీ ఓటు' అని స్పష్టమైన తెలుగులో అన్నారామె. నెల్లూరు అభ్యర్థి శ్రీ [illegible] కామాక్షయ్య కూడా ఇం. కాం. అభ్యర్థులను గెలిపించాల్సిందంటూ మాట్లాడారు.

తర్వాత గూడూరు - రాత్రి 8 అయింది. టి.వ హైస్కూలు మైదానంలో సభ. జనం కిటకిటలాడారు. మొదట మంత్రి శ్రీ నాదెండ్ల భాస్కరరావు మాట్లాడారు. తర్వాత ముఖ్యమంత్రి శ్రీ చెన్నారెడ్డి మాట్లాడుతూ, దేశానికి ఇందిరాగాంధీ నాయకత్వమే శరణ్యమని; ఆమె ప్రధాని కావడమే కాంగ్రెస్ ఐ. అభ్యర్థుల లక్ష్యమని అన్నారు. [illegible] ప్రమాదంలో మరణించినవారి కటుంబాలకు సానుభూతి తెలియజేస్తూ ముఖ్యమంత్రి; ఆ ప్రమాదంలో 43 మంది చనిపోయినట్లు తేలిందని; [illegible] దానికి చేసిన ప్రభుత్వాన్నేర్పాటు [illegible] అన్నారు.

కేంద్రంలో [illegible] పాలనను కొల్పియావే అవకాశం ఇప్పుడుమాత్రమే కల్గిందని అంటూ శ్రీమతి ఇందిరాగాంధీ, ముప్ఫయ్యేళ్ళలో కాంగ్రెసు సాధించిన, రెండేళ్ళలో జనతా [illegible] దేశాన్ని తనపార్టీ [illegible], వర్షాలు, తుఫాను, వరద ప్రాంతాల్లో [illegible] ఎన్నో సహాయక కార్యక్రమాలు అమలు చేసిందని; అవన్నీ అప్పుడప్పుడే [illegible] రాబట్టే తరుణంలో జనతాపార్టీ కేంద్రంలో అధికారానికివచ్చి దేశాన్ని మళ్ళీ వెనక్కు నడిపించిందని; ఈ రెండున్నరేళ్ళలో [illegible] దెబ్బతినడమే కాక, అంతర్జాతీయరంగంలోకూడా ప్రతిష్ఠ కోల్పోయామని ఆమె అన్నారు. దేశంలో [illegible] కోసం పోరాడే పార్టీ తమది మాత్రమేనంటూ, రైతులపార్టీ అని చెప్పుకునే లోక్‌దళ్ రైతులకే అన్యాయం చేసిందని, జనతా ఉత్తరప్రదేశ్‌లో రైతాంగం తమ వెన్నెముక కోల్పోయినట్లు బాధపడుతున్నారని ఆమె అన్నారు. తాము అధికారానికివస్తే [illegible] [illegible] ఆ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఇందిరాగాంధీ [illegible]. 1977 ఎన్నికల తర్వాత [illegible] మెజారిటీవున్న [illegible] ప్రభుత్వం [illegible] [illegible] మెజారిటీ [illegible] ఈ ఎన్నికల్లో [illegible]

— కొరప 12వ పేజీలో

పోటీ ముక్కోణంగావున్నా ముఖ్యమైనపోటీ ఇద్దరిదే!

ఈసారి ఒంగోలులోకూడా ముక్కోణపు పోటీ తప్పడంలేదు. లోక్‌దళ్ అభ్యర్థిగా రైల్వే కార్మిక నాయకుడు శ్రీ చైతన్య ఆఖరి నిముషాల్లో నామినేషను దాఖలు చేశాడు. మొదటనుంచీ ఆయన కిక్కడ పోటీ చేయడం ఇష్టంలేదట. కానీ, [illegible] బలవంతంవల్లనోరంగంలోకి దింపబడ్డారు. చైతన్య ప్రకాశం జిల్లాలోని అమ్మనబ్రోలుకు చెందినవాడే అయినప్పటికీ, ఈ జిల్లా ప్రజలు ఎరిగిన వ్యక్తిగాదు. కార్మిక నాయకుడుగా ఆయన [illegible] [illegible] ప్రజలకి సుపరిచితుడు. రైల్వే మజ్దూర్ యూనియన్ కార్యదర్శి.

అసలు ప్రకాశం జిల్లాలో లోక్‌దళ్‌కు బలమైన స్థానం లేదు; పలుకుబడి గలిగిన నాయకులు లేరు. కార్యకర్తల బలం కూడా లేదు. వీటన్నిటికీ తోడు ఆ పార్టీ అభ్యర్థి జిల్లాకు ఒకవిధంగా కొత్తవాడు. అందువల్ల ఈ ఎన్నికలో లోక్‌దళ్ ప్రభావం పెద్దగా కన్పించడంలేదు. శ్రీ ధనేకుల నరసింహం ఒక్కడే చైతన్యగారికి ఆధారం. ఆయనప్రభావం వల్ల కనిగిరిప్రాంతంలో తమకు తగినన్ని ఓట్లులభించగలవని ఆయన ఆశిస్తున్నారు.

ప్రచారంలో, పబ్లిసిటీలో, విజయావకాశాలలో అన్నిటా మొదటి స్థానం పులి వెంకటరెడ్డి గారిదే. అప్పుడే ఇందిరా కాంగ్రెస్ ప్రచారం పర్వత స్థాయికి చేరుకొనింది. ఇందిరాగాంధీ పర్యటన కార్యకర్తలకు ఉత్సాహాన్ని, ఊపును ఇచ్చింది.

అదీగాక పులి వెంకటరెడ్డి ఈ జిల్లా ప్రజలకుసుపరిచితుడు. పంచాయతీ సమితి అధ్యక్షుడుగా మాత్రమేగాక, శాసన సభ్యుడుగా, ఈ నియోజక వర్గంలో రెండుసార్లు గెలుపొందిన అభ్యర్థిగా ఆయన ఓటర్లందరికీ తెలిసినవాడు. నియోజక వర్గం అనుపానులు, ఓటర్ల మనస్తత్వాలు బాగా ఎరిగినవాడు. అందువల్ల ఆయన ప్రచారం పట్టాలమీద బండి నడకగా సాగిపోతున్నది.

ఒంగోలు

ఈ నియోజక వర్గంలో వున్న ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలలో మంచి మెజారిటీ రాగలదని అనుకొంటున్నారు.

ఐతే ఇందిరాకాంగ్రెస్‌లో అందరూ ఏకోన్ముఖంగా వున్నారా అంటే, ఉన్నారని చెప్పలేము. కొందరిలో అసంతృప్తి వుంది. కొందరిలో అయిష్టతవుంది. కానీ అది బయటకు వెళ్ళగక్కలేరు. వెళ్ళగక్కే ప్రయోజనంవుండదు గనుక దిగమింగుకుని వుండేతప్పదు. ప్రజల్లో ఇందిరాగాంధీపట్ల ఒక ప్రవాహం మాదిరి వస్తున్న అభిమానాన్ని ఎదుర్కొనేశక్తి వున్న నాయకులు జిల్లాలో ఎవరూలేరు. అందువల్ల వెన్నుపోట్లకు గిన్నుపోట్లకు అవకాశం వుండదు. పైగా పులి వెంకటరెడ్డి మీద ఎవరికీ ద్వేషంకూడా లేదు.

ఇక్కడ కాంగ్రెస్ (ఐ) కి ప్రధాన పోటీ జనతానుంచే ఎదురవుతున్నది. జనతా అభ్యర్థి శ్రీ ఆనం భక్తవత్సలరెడ్డి ఓటర్లకు అంత పరిచయస్తుడు కాకపోయినా, ఎ.సి. సుబ్బారెడ్డి కుమారుడిగా ఆయనకు కనిగిరి దర్శి వంటి ప్రాంతాలలో అభిమానం దొరుకుతున్నది. భక్తవత్సలరెడ్డి స్వతహాగా సహృదయుడు. ఆ మంచితనంతో ఆయన అనుచరులను కూడగట్టుకున్నారు. కావలి, ఉదయగిరి ప్రాంతాలలో ఆయనకు కొంత పలుకుబడివుంది. దాన్ని సమీకరించుకోగలిగితే ఈ రెండు నియోజకవర్గాలలో ఆయనకు చెప్పుకోదగిన ఓట్లే పడవచ్చు.

శ్రీ టి.పి. కొండయ్య అప్పుడే ఒకసారి నియోజకవర్గాన్ని చుట్టివచ్చారు. ఆయన [illegible] ఒంగోలులో పనిచేయగలడని అంటున్నారు. అందువల్ల భక్తవత్సలరెడ్డి గారి ప్రచారానికి పెద్ద ఇబ్బంది లేకుండా పోవచ్చు.

పరిస్థితి ఇదీ! ఇది ఇట్నే కొనసాగితే మాత్రం ఒంగోలు సీటు సునాయాసంగా ఇందిరాకాంగ్రెస్ వశం కావచ్చు. ఇక పోటీ విషయానికొస్తే, అభ్యర్థులు ముగ్గురైనా పోటీ జనతా, ఇం కాం ల మధ్యనే వుండబోతుంది. లోక్‌దళ్ నామమాత్ర పక్షంగా, వున్నదనిపించవచ్చు. ★

శ్రీహరికోట గార్డుల గడ్డాల సమ్మె!

శ్రీహరికోట షార్, ప్రాజెక్టులో పని చేస్తున్న సెక్యూరిటీ గార్డులు తమకు జరుగుతున్న అన్యాయాలకు నిరసనగా గడ్డాలు, మీసాలు పెంచుతున్నారట. ఈ ప్రాజెక్టులో 300 మంది సెక్యూరిటీ గార్డులు వున్నారు. వీరికి బడ్జెట్ ప్రకారం 875 రూపాయల జీతంరావాలట, కానీ, షార్ ప్రాజెక్టు అధికారులు వీరికి ఇస్తున్నది 375 రూపాయలు మాత్రమేనట. అయితే తమకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రతిఘటించడానికి సమ్మె వంటి తీవ్ర చర్యలకు పూనుకోకుండా, కేవలం నిరసనమాత్రం తెలపుతున్నా ఈ సిబ్బందిని అధికారులు నానాహింసలు పెడుతున్నారని. కేసులుపెట్టి కోర్టులకీడ్పిస్తున్నారని, కొందరికి ఉద్యోగాన దెబ్బతీయగా కూడా జరిగిందని సూళ్ళూరుపేటనుంచి శ్రీ [illegible] మునుస్వామి తెలియజేస్తున్నారు.

షార్ ప్రాజెక్టులో ఉద్యోగం దొరకడమే అదృష్టమని: వారికి మంచి జీతభత్యాలే కాక, విద్యవైద్యాది సౌకర్యాలుకూడా బాగా వుంటాయని ప్రతీతి. అక్కడ ప్రయివేట్లకు కూడా వాటిగురించి నందలిస్తారని అంటారు. మరి ఈ సమ్మె ఏమిటి? ఈ ఆందోళన ఏమిటి? ఇవ్వాల్సిన జీతం [illegible] ఇస్తున్నట్లు లెక్కచూపుతున్నమాట నిజమేనా? షార్‌లో ఏమి జరిగినా అది బయటకు పొక్కదు సాధారణంగా! ఆ మధ్య ఉద్యోగుల సమ్మె జరిగితే, దాన్ని రహస్యంగానే ఉంచారు. ఇప్పటి సమ్మెకూడా గుట్టుగానే జరుగుతున్నట్లుంది.

గుడ్లదొన బస్సులు గ్రామస్తుల గోడు!

కావలి నుంచి గుడ్లదొనకు పోవడానికి నాలుగు బస్సులున్నాయి. ఈ మధ్యలో దరిదాపు పాతిక గ్రామాలున్నాయి. పాతిక గ్రామాలకు ఈ నాలుగు బస్సులు ఏమూలకు చాలడంలేదట. కొత్తబస్సులు కావాలని దాలా కాలం నుంచి అడుగుతున్నారు ఆ గ్రామాల ప్రయాణీకులు.

అయితే, ఇప్పుడు ఉన్న నాలుగు బస్సులుకూడా సక్రమంగా నడవడంలేదు.

జిల్లావార్తలు

గుడ్లకొన సర్పంచ్ శ్రీ [illegible] వెంకట సుబ్బయ్య వ్రాస్తున్నారు.

పంటపాళెం రోడ్డు దుస్థితి

నెల్లూరుతాలూకా పంటపాళెం కన్పుల దొరువునుంచి ఒక బ్రాంచి రోడ్డువుంది. ఐదు కిలోమీటర్ల రోడ్డు ఇది. 1958 లో మొదటిసారి ఈ రోడ్డు వేశారు. అంతే, ఈ ఇరవైమూడేళ్లలో దానిముఖం మళ్ళీ చూడలేదు. ఈ రోడ్డు పొడవునా [illegible] పడివున్నాయి. రాకపోకలకు నానాయాతనగా వుంటుంది. ప్రభుత్వానికి ఎన్ని అర్జీలు ఇచ్చినా, పి.డబ్ల్యు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు గారికి ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఫలితంలేదని శ్రీ ఎస్. నారాయణరెడ్డి

— కొరప 12 వ పేజీలో

వధూవరులు కావలెనా?

బ్రాహ్మణ వధూవరుల వివాహ అన్వేషణ చేయుచున్నారా? వివరములకు మాతో సంప్రదించండి

బ్రాహ్మణ వివాహ సమాచార సేకరణ కేంద్రం

నెం 10-9-15 ఇంటి మిద్దెపైన

దారావారిపేట - కావలి.

బజాజ్

వాటర్ హీటర్లు



సేల్సు అండ్ సర్వీస్

బాబు ఎలక్ట్రానిక్స్

నెల్లూరు

ఫోన్ : 1212

ప్రెస్టీజ్ ప్రెషర్ కుక్కర్లు

మరియు

అన్నిరకముల

ఉషా ఫ్యానులు

క్యాలికులేటర్లు

సుమీత్ గ్రైండర్లు

స్టీలు బీరువాలు

మరియు

అన్నిరకముల

ఫర్నిచరు అమ్మబడును.

శ్రీదేవి ఏజన్సీస్

5, రాయాజిపేట

నెల్లూరు

నెల్లూరు ముచ్చట్లు

విమర్శకుడు

నాలుగు నామినేషన్లు

మొత్తం దాఖలైన నామినేషన్లవేసిన వారిలో శ్రీ అల్లం కృష్ణయ్య ఉపసంహరించుకున్నారు. బరిలో మిగిలిన అభ్యర్థులు వీరు- శ్రీ పి. కామాక్షయ్య (ఇం. కాం.), శ్రీ బి. పి. [illegible] (మార్క్సిస్టు), శ్రీ పి. [illegible] (జనతా), శ్రీ [illegible] (స్వతంత్ర (?)).

ఫలితం [illegible] ఈ నక్షత్రమండలంలోనే ఉండబోతుందా?

మంత్రుల దండు

ముఖ్యమంత్రితో కలిసి దాదాపు డజన్ మంది మంత్రులు ఒక్కసారిగా మనమీదికి దండెత్తివచ్చారు. ఈరోజు ఉదయం రెవిన్యూమంత్రి శ్రీ జనార్దనరెడ్డి పిల్లలు. [illegible] కుమారై పెళ్ళి. అది మంత్రుల రాకలోని విశేషం. ఇక శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, ఇతర రాజకీయ ప్రముఖులు, ఉన్నతాధికారుల సంగతి చెప్పనే అక్కర్లేదు. రాత్రి నుంచి టౌన్ కిటకిటలాడుతూంది.

మంత్రులకు, ఉన్నతాధికారులకు ప్రాముఖ్యాలే తప్ప స్వకార్యాలుండవు. పెళ్ళికొచ్చినా, అది 'అధికార పర్యటన' క్రిందనే జమ అవుతుంటుంది.

కల్యాణ మంటపం

తిరుమల తిరుపతి దేవస్థానంవారు పది లక్షలు వెచ్చించి దర్గామిట్టలో ఎస్ పి బంగళా సమీపాన కట్టించిన శ్రీ వెంకటేశ్వర కల్యాణమంటపానికి ఈ ఉదయం ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి ప్రారంభోత్సవం జరిపారు. కల్యాణమంటపం సువిశాలంగా, 'పెద్దపెళ్ళిళ్ళ'కు సౌకర్యవంతంగా వుంది.

ప్రారంభోత్సవసభకు శ్రీ జనార్దనరెడ్డి అధ్యక్షించారు. టి. టి. డి. వారు ప్రచురించిన పవిత్ర పుస్తకాలను దేవాదాయ మంత్రి శ్రీ పి. వి. చౌదరి ఆవిష్కరించారు.

వెంకటేశ్వర కల్యాణమంటపం లోగా కొక అలంకారం. ఇక కస్తూరిదేవి విద్యాలయానికి [illegible]

మెదడు వాపువ్యాధి- మరి ఇద్దరి మృతి

వారం రోజుల క్రితం ఆత్మకూరులో మెదడు వాపువ్యాధికి పది, పన్నెండేళ్ళ బాలురిద్దరు చనిపోయారు. ఎర్రబొమ్మ [illegible], జువ్వలపల్లి, చవలపల్లి మొదలైన గ్రామాలనుంచి మొత్తం పదిమంది పిల్లకాయల్ని ఆత్మకూరుకు తీసుకొచ్చి, డాక్టర్ కొండారెడ్డి నర్సింగ్ హోంలో చేర్చారట. వారిలో ఇద్దరు పోగా, మిగిలిన వారు ప్రమాదస్థితిలో ఉన్నారట.

అసలేమి, జిల్లాలో మరెక్కడా ఈ వ్యాధి ప్రబలనున్నట్లు వార్తలు లేవు. గూడూరు, వెంకటగిరి తాలూకాల్లో కూడా ఏమంత ప్రమాదానికి ముందు మాత్రమే వచ్చిపోయినట్లుంది. ఐతే ఆత్మకూరు ప్రాంతం విపరీతంగా వుంది. పంది కనిపిస్తే చిత్తర పోతున్నారు. [illegible] బిడుకు బిడుకుమంటున్నారు.

టౌన్లో పందుల సమస్యకు కొంత తగ్గినట్లుంది కానీ పూర్తిగాపోలేదు. ముఖ్యంగా విస్తోహార్బర్ ప్రాంతాల్లో పందులు ఎప్పటి మాదిర్నే యథేచ్ఛగా విహరిస్తున్నాయి. పైగా టౌన్లో దోమలబాధ ముమ్మరంగా లేనంత జాస్తిగా ఉంది. దోమాయణంలో ప్రతిరాత్రి శివరాత్రి అవుతూంది. అవైనా మామూలు దోమలుకావు. హైబ్రిడ్ దోమలేమో, ఒక్కొకటి ఈగసైజులో ఉన్నాయి. ప్యాన్ల క్రింద, దోమతెరల మాటున నిదురించే వారినే అవి వేధించి చంపుతుంటే, ఇక ఏ ఆచ్ఛాదనా లేకుండా, నడివీధుల్లో రోడ్లప్రక్కన, కాల్వగట్ల మీద పొర్లాడే దరిద్రనారాయణుల గతేమిటి? ఈ దోమలబారినుంచి వారినెవరు రక్షిస్తారు?

కమీషనర్ శ్రీరామచంద్రారెడ్డి హుషారైనవారు: టౌను దారి చెయ్యాలనే సదుద్దేశం కలిగినవారు. ఐనా ఎందువల్లనో టౌన్ను పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా వుంచలేకపోతున్నారు.

రాజీనామా

కాంగ్రెస్ (అర్స్)కు జిల్లా అధ్యక్షులు శ్రీ ఎల్ వి కృష్ణారెడ్డి రాజీనామా ఇచ్చారట.

కృష్ణారెడ్డి గారికి లేటర్ నాయకత్వం కలిసివచ్చినంతగా, లాభించినంతగా, రాజకీయాలు అచ్చిరావటంలేదు.

నిరాహారదీక్ష

ముసునూరువారిపాలెం రోడ్డు ఆక్రమణలను తొలగించాలని శ్రీ ముసునూరు సుందరరామిరెడ్డి 13 తేదీ నిరాహారదీక్ష ప్రారంభించారట.

సుందరయ్య తొందరపడ్డారు. ఆక్రమణలు తొలగింపుకు ఆర్ డి ఓ గారు సర్వే చర్యలకు ఉత్తర్వుచేశారు. అందువల్ల ఈ నిరాహార దీక్ష విరమించుకుంటే ఉన్నతమైనా పరిమించవలసింగా సుందరరామరెడ్డిని కోరుతున్నాము.

ఒక జోకు

"ఆర్ వి. డబ్ల్యు డి. ఆఫీసా, ఏనాడూ కొంపా" అంటూ ఒకరు ఒకరేఖ వ్రాశారు.

కరువు తీరుకుంటే కాళ్ళమీద పడుతుంది. నెలరోజులు ఓపికపట్టండి, తర్వాత మాట్లాడుకుందాం!

విశిష్టాద్వైతం

విశిష్టాద్వైతోభయంగూర్చి శ్రీరంగం - పరాశర సుదర్శనభట్టరుస్వామి ఉపన్యాసాలు ఈరోజునుంచి వైకుంఠ 13 తేదీ వరకు రోజూ ఉదయం 7-30 కు పాండురంగ అన్నదానసమాజంలో తిరుప్పావైనుగూర్చి రాత్రి 7 కు శివరంవారిపేటలోని కల్యాణ విలయంలో రామానుజంగూర్చి ప్రసంగిస్తారు. భక్తులకు సదవకాశం.

నెల్లూరు బజారు

మొలగొలుకు	పుట్టి	1130.00
2508		1020.00

★

కావలయును

సేల్సుమెన్ / గరల్సు - 4 (వయస్సు 25 నుండి 35) వాచ్ రిపేరర్లు- 5, మేనేజర్ - 1 (వయస్సు 35 నుండి 40) డిగ్రీ వుండవలయును, కనీసం 5 సంవత్సరముల అనుభవం వుండవలయును

మదీనా వాచ్ కంపెని

HMT వాచ్ డీలర్స్

హెడ్ ఆఫీసు: కో-ఆపరేటివ్ బ్యాంక్ ఎదురుగా ట్రంకురోడ్డు - నెల్లూరు

బ్రాంచి: జె. సి. ఆర్. మునిసిపల్ బిల్డింగ్స్ ట్రంకురోడ్డు - నెల్లూరు

రోగుల ఆశ్రయమా? పందుల నిలయమా?



ప్రమాదకరమైన మెదడువాపు వ్యాధికి మూలం పందులని తేల్చారు. గూడూరు గవర్నమెంటు హాస్పిటల్ పందులకు ఎంతటి అనుకూలమైన ఆహ్లాదకరమైన నివాస స్థలంగా వుందో చూడండి!

కామాక్షయ్య అభ్యర్థిత్వం- ఎన్నడూలేని ఐకమత్యం!

కామాక్షయ్య అభ్యర్థిత్వం ఇందిరాభిమానులను [illegible]. 10 తేదీ నామినేషన్ వేయడం ఆరోజే ఇందిరాగాంధీ నెల్లూరులో ఉపన్యసించడం: దీనితో జిల్లాలోని ఇం. కాం. శాసనసభ్యులందరూ సమష్టిగా ఆయనతోటి ఉత్సాహంగాపోయి నామినేషన్ కార్యక్రమంలో పాల్గొనడం, ఇ. కాం. కార్యకర్తల సమావేశం జరిపి అందరూ ఏకగ్రీవంగా పార్టీ అభ్యర్థి విజయానికి పని చేయాలనుకోవడం చిన్న కోరంగా [illegible] ప్రారంభమే అభ్యర్థిత్వాన్ని బలపరచడంలోనే కామాక్షయ్య అదృష్టం వెల్లడైంది. పార్టీలోని ఈ ఐక్యత ఆతని విజయావకాశాన్ని దృఢతరం చేస్తున్నది. శుభం, శుభం, శుభం!

అభ్యర్థిత్వంలో పోటాపోటీలుంటాయి. [illegible] కాని ఒకసారి నిర్ణయం జరిగిపోయిన తర్వాత, విభేదాలను గుట్టకట్టి దిగమ్రింగి విభేదం లేకుండా అందరూ సమైక్యంగా పార్టీ అభ్యర్థిని బలపరచడమనేది. మాకుతెలిసి జిల్లాకాంగ్రెస్ స్వాతంత్ర్యానంతరపు చరిత్రలో ఇప్పటికి వున్నట్లు జ్ఞాపకంలేదు. జిల్లా రాజకీయాలను పాతికేళ్ళపాటు శాసించిన ప్రభువులకు ఇష్టంలేని ఏ అభ్యర్థికైనా పనిచేయడం, ఓడగొట్టను ప్రయత్నించకుండా వున్నారా? వా [illegible] కాదు, 1946 మొదలు చూస్తే. అటువంటి విధ్వంసక చరిత్రే కనపడుతుంది. ఆ రెండు దొంతులకి మొట్టమొదటి సారిగా ఇప్పుడు స్వస్తి జరిగింది. శాసనసభ్యులందరిని జనార్దనరెడ్డి ఏకత్రాటిమీద కామాక్షయ్య వైపుకు నడిపించారు: ఆయన అభ్యర్థిత్వానికి మద్దతుగా నిలిపారు. తన అభిప్రాయాలు ఏమైనాకావచ్చు, ఇటువంటి సమయం సందర్భంలో ఉదాత్తంగా వ్యవహరించగలగడమే జనార్దనరెడ్డిలోని విశిష్టత.

కామాక్షయ్య నామినేషన్ సమయంలో శ్రీ ఆనం సంజీవరెడ్డి, నల్లపరెడ్డి సోదరులు హాజరై వుండినారు. సంజీవరెడ్డిగారు జి. కాం. ఆఫీసులో జరిగిన సమావేశంలో ఉపన్యసించారుకూడా. పార్టీ వేదికమీద ఆయన మొదటి సాక్షాత్కారం ఇదే.

గతపర్యాయం కామాక్షయ్య మెజారిటీ 1 లక్ష 42 వేలు: ఈసారి అది ఇంకో లక్షన్నా పెరగాలి.

ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి, రెవిన్యూమంత్రి శ్రీ జనార్దనరెడ్డి 14 తేదీ ఎన్నికలప్రచారం ప్రారంభించారు. ఉదయం నుండి సాయంత్రందాకా బుచ్చి, ఆత్మకూరు, ఉదయగిరి, వింజమూరు, కావలి సభల్లో పాల్గొంటారు.

* * *

తిరుపతికి శ్రీ పి. పెంచలయ్య నామినేషన్ వేశారు. చిత్తూరుజిల్లా నాయకులు ఎందుకో ఆయనకు అనుమానంలేకుండా చేస్తున్నారు కాంగ్రెస్. ఆయనది వర్క్ మీద బండినడకేనని తిరుపతి ముఖ్యులు చెప్తున్నారు.



తిరుపతి అభ్యర్థి పి. పెంచలయ్య

పెంచలయ్య రాజకీయాలకు కొత్త కాదుకాని, ప్రత్యక్ష రాజకీయాలకు, అంతలోనూ ఎన్నిక రాజకీయాలకు కొత్తవారు. బి ఎస్‌సి, బి యల్. డిగ్రీలు కలిగిన విద్యాధికుడు. సాదరసంపదకు మనకు దనం; ఇందిరాగాంధీపట్ల పరిపూర్ణ విశ్వాసం కలిగినవ్యక్తి. పార్లమెంటు సభ్యత్వానికి అన్ని అర్హతలు కలిగినవ్యక్తి. హరిజనులలో దొరకడం అరుదు.

పెంచలయ్య స్థానికుడుకాదని కొందరు తిరుపతి ఇందిరా కాంగ్రెస్‌వారలు అభ్యంతరం దేశారట. పెంచలయ్య స్వగ్రామం తుమ్మూరు: అది సూళ్ళూరుపేట నియోజకవర్గంలోనిది. సూళ్ళూరుపేట తిరుపతి పార్లమెంటు నియోజకవర్గంలోనిది. అటువంటప్పుడు పెంచలయ్య స్థానికుడు కాదనేమాట అర్థంలేనిది, అసూయాగ్రస్తమైనది. తిరుపతి నియోజకవర్గం ఏర్పడి నప్పటినుండి చిత్తూరు జిల్లావాడే అభ్యర్థి అవుతున్నారు. ఒక్కసారి నెల్లూరుజిల్లాకు సంబంధించినవారు అభ్యర్థి కాకూడదా? దానికి ఏమి ఏందుకు?

★

బెట్టుపడిన సంబంధాలు

(మొదటిపేజీ తరువాత)

అభ్యర్థుల నిర్ణయంలో విస్మరించిందంటే నమ్మడం[illegible] కాని ఆ[illegible]న [illegible] పూర్తి విశ్వాసం నమ్మకుండడం ఎల్లా అనేది సమస్య అవుతుంది. పాతనభ్యులలో కొందరిని మార్చడం అవసరంగానవచ్చునని చెన్నారెడ్డిగారు ఇదివరకు ప్రకటించారు. కాని పాతసభ్యుల దరిక టిక్కెట్లు ఇవ్వబడ్డాయి. చెన్నారెడ్డిగారిమాట సాగివుంటే రాజకల్లుకోటి అసమ్మతీయులకు అభ్యర్థిత్వం దొరికివుండేదికాదు. కాని వాళ్ళకు నాలుగు స్థానాలివ్వబడినాయని అంటున్నారు. చెన్నారెడ్డిగారి స్వంత అభ్యర్థులనేవాళ్ళుకూడా పడగొట్టబడ్డారు. బ్రహ్మానందరెడ్డిగారు ఇం. కాం. లో చేరడం, ఆయనకు నాలుగు స్థానాలివ్వబడడం జరిగింది. పీటన్నిటినిబట్టి అభ్యర్థుల నిర్ణయంలో చెన్నారెడ్డిగారి ఇష్టం నెరవేరలేదని గట్టిగా అనుకోవలసి వస్తున్నది.

ఎందువల్ల ఇట్లాజరిగింది? అంతరంగిక రాజకీయాలెన్ని వున్నాయో తెలియదుకాని, అభ్యర్థులందరూ నేరుగా తనకు విశ్వాసపాత్రులుగా వుండాలని, తన నేతృత్వంలో వుండాలని ఇందిరాగాంధీ భావించి ఈ విధంగా వ్యవహరించి వుంటుందనుకోవడం పొరపాటవుతుందా?

అసమ్మతివర్గీయులను ఆమె ఇప్పటి వరకు అణచిపెట్టింది; వారిని త్రోసివేసి చెన్నారెడ్డిని సమర్థించింది. అసమ్మతీయులకు ఒక్క మంత్రిత్వం ఇవ్వకున్నా ఊరకున్నది; గోకా రామస్వామి రాజీనామా ఇస్తే ఆ క్షణమే పట్టించుకోలేదు. మంత్రివర్గంనుండి ఏకగుర్తి [illegible] త్రోసివేస్తే అదేమని అడగలేదు అసమ్మతీయులు ఆమె వైపరికి వెళ్ళి [illegible], పార్టీని వదిలిపోవాలనే ఆలోచనలో పడ్డారు. అమృతరావును ముందుకుత్రోసి ముఖ్యమంత్రిమీద బహిరంగ తిరుగుబాటు పూనుకోదలచుకున్నారు. ఆసమయంలోనే ఆ [illegible] ఒకపత్రికటనకూడా చేశారు. అసమ్మతీయులలో పదిమంది నైనా [illegible]

([illegible]లో చే[illegible]తున్నారంటూ ప్రకటించారు. కాని అసమ్మతీయుల [illegible] సమావేశాన్ని పెరిగేయడం [illegible] పోటీపోటీ [illegible] విడిచారు, పార్టీ అభ్యర్థి విజయానికి చిత్తశుద్ధితో కృషిచేయాలని ప్రకటించారు. [illegible] ఈ వరిణామాలకు ప్రాపాంచిక [illegible] కారణం. "ఇందిరాగాంధీ పేరిటనిలో ఏదో తారక మంత్రం ప్రాపిస్తుంటుందని వీరిలో మార్పుకు ఆదేకారణంకావచ్చు" ననే[illegible] [illegible] ఆ తారకమంత్రం అభ్యర్థుల నిర్ణయంవరకు చేసివుండవలసిన [illegible]

వి. వి. నరసింహారావు ఆమెకు బాగా ఎరిగినవారు; ఆమె ఆరోధనలు, [illegible] వాలను బాగా అవగాహన చేసుకున్నవారు. ఆమె మనసును ఎరిగినవారుకాబట్టి, అసమ్మతీయులను ఈ అనుకూల తరుణం వరకు నెదురుకుండా పట్టుకొచ్చారేమోనని పిస్తుంది.

రాగల రెండుమూడు మాసాలు రాష్ట్ర రాజకీయాలు రంజుగా వుండబోతాయని రాజకీయజ్ఞుల వూహ ★

జనవాణి

(1 వ పేజీ తరువాత)

టొ[illegible] గోతవన్నిటినీ దొంగలు దొంగలు [illegible] [illegible] వలె [illegible] కొంటున్నారు 'రిజర్వ్' అని వ్రాసుకొంటున్నారు. ఏదో తమసొత్తయినట్లు! ఇంకే ప్రజాస్వామ్యదేశంలోనూ ఇటువంటి దురవాటు వుండదేమో!

కాబట్టి ఓటరు సోదరులారా, మీకోకమనవి. ఓటుకోసం వచ్చిన ప్రతి అభ్యర్థి దగ్గరా మీరొకమాట తీసుకోండి. ఎన్నికలు కాగానే ఈ అడ్డమైన వ్రాతలు చెరిపేస్తా మన్న వాగ్దానం చేయించుకోండి.

నెల్లూరు —పోలూరి దేవమణి

రాష్ట్రంలో ఇం. కా.

(మొదటిపేజీ తరువాత)

[illegible] ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి-కు స్వాగతం [illegible] [illegible] [illegible] ప్రాధాన్యత ఏమైనా [illegible] అనేది [illegible] [illegible] ఏమీలా వుంటుంది. మహా[illegible] [illegible] మంత్రివర్గంలో స్థానం ఆ స్థానం [illegible] రెడ్డిగారిని [illegible] [illegible] గానాం జరిగాయి [illegible] ఆయన రెడ్డిగారన్నారు. వారూ మంత్రి [illegible] [illegible]. చివరకు [illegible] మరి! ★

మేము-మీరు

(8 వ పేజీ తరువాత)

మైన చిన్న [illegible] ఒకటాటు వాళ్ళురేకపోవడం [illegible], తరతరాలుగా మనల్ని పట్టిపీడిస్తున్న కర్మ సిద్ధాంతమే ఇందుకు కారణమై వుండాలి.

[illegible] అని ఒక ఎత్తికన్న. కాని, క్షత్రియవైద్యులం దగ్గర [illegible] కేమంచంఖ్యలో పోలిస్తే [illegible] బహుస్వల్పం.

నెల్లూరు—డాక్టర్ ఇ. రాజగోపాలరెడ్డి

"ఎలక్షన్"

బిట్ నోటీస్, బ్యానర్లు, సినిమా స్లైడ్లు వాల్ పోస్టర్స్

అన్ని పార్టీల వారివి మా వద్ద వున్నాయి

– సంప్రదించండి –

Phone No. 1592

ESTD 1946

"ముని ఆర్ట్స్"

Regd Unit

సంతపేట - నెల్లూరు.

ఎన్నికల రంగంలో ప్రచ్ఛారంగా 1952 నుండి బిట్ నోటీస్ తయారీలో కీర్తిగడించిన సంస్థ

చలికాలానికి-

[illegible] విక్రయిల [illegible] వద్దిద్దుకున్నవి

భరణి టెక్స్ టైల్స్

(TAILORING ATTACHED)

ట్రంక్ రోడ్డు - నెల్లూరు

ఫోన్ : 444

స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా

విద్యానగరు (వాకాడు) - నెల్లూరుజిల్లా

వేలం నోటీసు

ఇందువలన యావన్మందికి తెలియజేయునది యేమనగా స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా విద్యానగరు-వాకాడు (నెల్లూరుజిల్లా) బ్రాంచిలో బంగారునగలపై తీసుకున్న అప్పు రెండు సంవత్సరములు మించియున్నను చెల్లించనివారికి నోటీసులు పంపించియున్నది. అట్టివారు తక్షణం సదరు అప్పు మొత్తములను చెల్లించనియెడల, వారు బ్యాంకులో తాకట్టు యుంచిన బంగారు నగలను తే 22-12-1979 దిన సాయంత్రం 4 గంటలకు విద్యానగరు - వాకాడు స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా బ్రాంచి ఆవరణములో బహిరంగముగా వేలం వేయబడును అని తెలియజేయడమైనది

వేలం షరతులు

1] వేలంలో పాల్గొనదలచినవారు ముందుగా రూ 50 లు ధరావత్తు చెల్లించవలయును

2] బంగారు ఆభరణములు విడివిడిగా వేలం వేయబడును. (ఉమ్మల, ఉంగరములు వగైరా చిన్నచిన్న వస్తువుల వీలునుబట్టి జతలుగా వేలం వేయబడును)

3] వేలంలోని ప్రతివస్తువు హెచ్చుగా పాడినవారికి ఇయ్యబడును. వారు పైకం తక్షణం చెల్లించవలయును, అట్లు చెల్లించనియెడల ధరావత్తు మొత్తము వాపసు ఇవ్వకుండుటకు బ్యాంకువారికి అధికారముగలదు

4] ఏ ఆభరణమునకైనను బ్యాంకు వారు నిర్ణయించిన కనీసపుధర రానియెడల సదరు వస్తువు వేలం వేయకుండా నిలుపుదల బ్యాంకువారికి అధికారము గలదు

5] వేలం రద్దు అవసరమైనయెడల వాయిదావేయుటకు లేదా వేలం మధ్యలో నిలిపివేయుటకుగూడా బ్యాంకువారికి అధికారముకలదు

6] ఈ వేలం విషయములో తుదినిర్ణయం బ్రాంచి మేనేజరువారిది. ఇతర వివరములకు బ్యాంకు పనిచేయు వేళలలో బ్రాంచి మేనేజరుగారిని లేదా వారు అనుమతించిన అధికారులనుగాని కలుసుకొని సంప్రదించవలెను

వేలం వేయబడు వస్తువుల వివరములు బ్యాంకు పనిచేయు వేళలలో తెలుసుకొనవచ్చును.

జె. జి. వి. కృష్ణయ్య

బ్రాంచి మేనేజరు- విద్యానగరు (వాకాడు)

21-12-79 తేదిన ప్రారంభం!

సింహపురి మహిళాలోకానికి శుభవార్త!

నెల్లూరు పౌరులకు సుపరిచితులు,

వస్త్ర వ్యాపారంలో విశేష అనుభవం గడించిన

విమల్ శిల్క్ హౌస్

(GENTS TEXTORIUM)

వారి నేతృత్వంలో

స్త్రీలకోసమే ప్రత్యేకంగా తీర్చిదిద్దిన

అధునాతన షోరూమ్

మహారాణి

(LADIES TEXTORIUM)

PHONE 985

కాపువీధి : : నెల్లూరు-1

శ్రీ రంగనాథ యాత్రా స్పెషల్

24-12-79 తేది సోమవారం రాత్రి 3 గం. నెల్లూరునుండి

2 వ తరగతి త్రిటియర్ స్లీపర్ క్యారేజీ బయలుదేరును

—17 రోజుల యాత్ర—

పూరి, భువనేశ్వరము సాక్షిగోపాలము, కోణార్క్ - (సూర్య దేవాలయము) కలకత్తా, గయ-బుద్ధగయ, కాశీక్షేత్రము, అలహాబాద్, ఢిల్లీ, మధుర, బృందావనము, ఆగ్రా, వ తిరుపతి 10-1-80 తేది నెల్లూరుతో యాత్ర సమాప్తము.

2 వ తరగతి రైలుచార్జీ భోజనము, కాఫీ - ఫలహారములు, బస్సు, టాంగా చార్జీలు, పూర్తివసతులతోపాటు టిక్కెట్టు 18 రు 985

—15 సీట్లు మాత్రమే వున్నవి—

వివరములకు : కె. కన్నయ్య, 21/692, వాడవారివీధి, నెల్లూరు.

శివారెడ్డి పద్యాలు

గాంధి యిందిర

తల్లి యిందిరమ్మ నెహ్రూ విస్సెనై
ఎగుపకెత్తి వెత్తి జగతికెల్ల,
పల్లెపల్లెజనము పల్లమైనావమ్మ
దారిలోనుగు ఎన్నికలు లెల్లు!

అశితస్తై గాంధి ఆగ్లంలో పాలితప్ప
మంచిపెద్ద నెహ్రూమర్ల మంత్రి
అనుసరించి సభలు జందించసాగారు
చెవిని గొప్పవింత చేసినారు.

అమ్మమహిమ వాన ఆగిపొయ్యిందంచు
కుప్పిగంతు లేశ కూలినాలి
పేదదిక్కు కవివికాదంటె నాపైన
కురియదాండి రాళ్ళకుంభవృష్టి.

ఇందిరమ్మ తిరిగి ఏకఛత్ర రాజ్యాన్ని
ఢిల్లీపీఠమెక్కి, పాల్లమాట
రాదు యీదినోట, రాజంతులకు లోక
కాన్త వాక్కుయింది కత్తిరించి.

కష్టపడనివారు యిలవేల్పులంటేనె
ముఖముచిట్లగించి మొక్కనోరు
దారిపొడుగు తేరి దండాలు పెట్టారు
పుండిమెన్మరియను యిదిరపలె.

డి. శామాక్షయ్య

కారు తిరగబడ్డా,
కారుల్లో వెళ్ళినదను కనిపించా,
మారాజు గాంధియింది ర
పేరు మ్రోగుతుంది అన్దై పెరిగిపోయింది

అయ్యకాంగిరేను హస్తముగనిపిస్తె
కాల్లొండితె మోర్చి కలసుకట్టె
మ్రొక్కువారు జనము లెక్కించె పీడేర
కామాక్షయ్య! వ్యంగ్యొక్తికదు ఇది ఢిల్లీ-

అష్టావధానం

అష్టావధాన మన్నిట
కష్టతరమైంది, సాము కత్తిమీద నుమ్
పస్తపరాలా! కవిత
గోష్ఠికి చేరారె కొత్త క్రొత్తద పీడే!

చప్పటూరు నాల్కరాజన!
నువు నోటిచెరిస్తె గొంతు నువు సారిస్తే
చెవులకు వేరొక దిన్నరు
అవసరమేలేదు, కాదు అతిశయ దిద్దీ!

మాలలేస్తె మెడకు మంత్రుల్నిరావించి,
సీనిమారలకును చెక్కులిస్తె,
కలదు యిహామువరము, కవుల నెన్నావిస్తె
వచ్చేదేంది మూట కొరిగదేంది!

కవులబట్టకొచ్చి కళ్యాణమంటపాల్లో
అదరించుకొంత లబ్దిలేదు,
మండలముకు క్రొత్త మర్యాదనేర్పారు
క్రొత్తదారి త్రొక్కి కొంత సీ. పి.

రేబాల రాధిక

వల్లెవేసవేసి పెళ్ళిళ్ళ మంత్రాలు
పచ్చి జుట్టునస్తె స్థాపిపోయె,
పక్కముక్కతెప్పి యిదిగిస్తె, రేబాల
రాధికమ్మ పాలంచినదొమ్మ!

నల్లపరెడ్డి ఉమ

బాలకాలమైంది కాలేజీ కే లో
ఉమను కట్టాలాడి, పుద్దిపట్టె,
మైపొయింది పదైమన్నిప్రాయాలంటె
పీటగాల కవివి ప్రాలమాల! ★

సభలు—సమావేశాలు

(4 పేజీ తరువాయి)

శ్రీ వి. ఎస్. రామచంద్రరావు పాతో హిత్యంలో కార్యక్రమం యూవద్దూ శాస్త్రోక్తంగా జరిగింది. మంత్రాలకు బదులు, ఇంగ్లీషు కొటేషన్లతో సమావేశాన్ని శ్రీ గంగాధరరావు ప్రారంభిస్తూ, లయన్స్ క్లబ్బులు పెట్టబడినవారుల సంఘాలుగా, పట్టణవాసుల క్లబ్బులుగా పుంటున్నాయని; వీట్ని పూర్తిగా మానవ్యాత్మ చెయ్యాలని అన్నారు. జరిగియుంటే, సేవా తీరు వ్యక్తిత్వం ప్రజాస్వామ్య పద్ధతి. గ్రామీణ ప్రాంతాలపైపు మొగ్గి ఇవి ఆంధ్రప్రాంతం లయన్స్ క్లబ్బులు ప్రయోజనకరంగా రూపొందగలవని. నేత్ర శిబిరాలు, గ్రామీణ విద్యుత్తంతల్ల ప్రజల సమస్యల తీరవని! రాజకీయంగా, ఆర్థికంగా దేశం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో లయన్స్ కూడా తమ బాధ్యత నిర్వర్తించాలని ఆయన సూచించారు. ఈ నూతన లయన్స్ కు పేమాత్రం రుచించిందో తెలియదుగానీ, తదనంతరం సెరబ్బాటరు శ్రీ ఎ. వి. మన్నరామయ్య మరుకు లయన్స్ కార్యక్రమాలను కొంతవరకు సమర్థించుకున్నారు. తాము మధ్యతరగతి వాళ్ళమేకానీ పెట్టుబడిదారులము కామని; తమ సేవాకార్యక్రమాలన్నీ గ్రామీణ ప్రాంతాల్లోనే జరుగుతున్నాయని; రాబోయేకాలం, ప్రజాస్వామ్యం తమలో లేకపోలేదని ఆయనన్నారు.

గూడూరు లయన్ శ్రీ సి.సి. కృష్ణయ్య పాతవీరెను ఆవిష్కరించారు; శ్రీ ఆర్. ఎల్. రెడ్డి 'వస్తదే కవులు' దస్ని విడుదల చేశారు.

రామరెడ్డిగారి వర్ధంతి—నాగభైరవ సన్మానం

తిక్కవరపు రామరెడ్డిగారి ఆరవ వర్ధంతి 8 తేది టౌన్ హాల్ రీడింగ్ రూములో తిక్కన సాహిత్య సభ సప్ను ఆధ్వర్యాన, శ్రీ ఆర్. ఎల్. రెడ్డి అధ్యక్షత తన జరిగింది. ఉభ్యుదయకవి శ్రీ నాగభైరవ కోటేశ్వరరావు 'గురజాడ నుంచి బెజవాడ దాకా' సాహిత్యసమీక్ష చేసి, డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి సన్మానం స్వీకరించారు.

గురజాడ అప్పారావుగారు తెలుగు సాహిత్యానికి వేగుచుక్కవంటి వారని అంటూ, ఆయన సాహిత్యంలో తెచ్చిన గొప్ప సృష్టాన్ని కోటేశ్వరరావు చక్కగా విశ్లేషించారు. భావకవిత్వం, అభ్యుదయ కవిత్వం, దిగంబర కవిత్వం, విప్లవ కవిత్వం, అనుభూతి కవిత్వం - ఇవన్నీ ఒకదాన్నొకటి 'కొట్టేసుకుంటూ' వచ్చాయని కోటేశ్వరరావుగారంటూ, అనుభూతి కవిత్వం మీదకూడా విరక్తి విసుగు కలుగుతున్న తరుణంలో బెజవాడ గోపాలరెడ్డిగారు సరళమైన భాష భావాలతో కవిత్వం చెప్పడం మొదలుపెట్టారని; అనుభూతి కవిత్వంలోని గంధరగోళం గోపాలరెడ్డిగారికవిత్వంలో వుండదని; కొన్నాళ్లకు సాహిత్యం అనుభూతి కవిత్వ దోరణినుంచి ఒక మలుపుతిరిగి, గోపాలరెడ్డిగారి కవితాదోరణిని చేరుకోవచ్చునని; ఆ విధంగా గోపాలరెడ్డిగారి కవిత్వం సాహిత్యంలో ఒక మలుపు అయినా కావచ్చునని కోటేశ్వరరావుగారి అభిప్రాయం.

తొలుత శ్రీ గోనుకొండ వెంకట సుబ్బయ్య స్వర్గీయ తిక్కవరపు రామరెడ్డి గార్నిగూర్చి జాషువావంటి ప్రసిద్ధ కవులు రాసిన పద్యాలు చదివారు. ★

వ్యవసాయ క్షేత్రాలు

(2వ పేజీ తరువాయి)

ప్రయత్నిస్తుంది. అట్లాంటి సంఘవిద్రోహశక్తులను మొత్తంసమాజం బాగుపడకుండాచూడడమే కాక; అది శిథిలమౌపతాయి తాలూకు కాపాడదానికి మాత్రమే ఉపయోగపడేవిధంగా దానిలో అవినీతి, లంచగొండితనం పెరిగేలా తన ఒకిలాలను చాస్తుంది. ఆవిధంగా ఆ సామాజిక కార్యక్రమాన్ని కళ్ళి కంపు కొట్టేట్టుచేసి, తనవ్యవస్థలో ఇముడ్చుకొని తన స్వార్థానికి వినియోగించుకొంటుంది. పెట్టుబడిదారీ విధానం ఎప్పుడూ తన పంథి సమాజాన్ని సృష్టించడానికే ప్రయత్నిస్తుంది. గమనిక. అందులో ఆతీతేతం వ్యవసాయ తాలూకు లిపోన్నలను సైతం అది చిత్రీకరిస్తున్నారు. మన సహకార వ్యవసాయ పథకం నిరంతరంగాడానికి ఇదొక్క కారణమే. ఈ క్షేత్రాల బాగోగులను పరిశీలించేవారు ఇదంతా దృష్టిలో పెట్టుకోవడం తప్పదు.

ఐతే జిల్లాలోని మొత్తం 894 సహకార వ్యవసాయ క్షేత్రాలన్నీ విఫలమయ్యాయని మేము విమర్శించడంలేదు. కొన్ని బాగున్నాయి; కొన్ని బాగలేవు. ఇవి బాగలేకపోవడానికి కారణాలు వున్నట్టే; అవి బాగుండడానికీ కారణాలున్నాయి. అన్నీ విశదంగా విశ్లేషించి చూడాలి.

• • •

'రాయంచే' అని మేము కోరినమేరకు నెల్లూరు కొంతమంది తమకు ఆయా ప్రాంతాల్లోని సహకార వ్యవసాయక్షేత్రాల తీరుతెన్నులను విపులంగా వ్రాశారు. ఈవారం అవి వినండి.

ఉప్పలపాడు గ్రామంలో నాలుగేళ్ళ క్రితం ఏర్పడిన సాగుకు లాయికి ఆయ్యే భూమితలా 20 సెంట్ల లెక్కన 70 మంది హరిజనుల కిచ్చారు; మరి కొంతమంది హరిజనేతర పేదలకుకూడా ఇచ్చారు ఈ క్షేత్రంలో హరిజనులకుగాను నాలుగు ఫిల్టర్ పాయింట్లు వేయించారట; ఇతరులకు మట్టి ఆయిలింజన్లు ఇచ్చారట. మొదటి సంవత్సరం వేరుసెనగ, మనుబు ఒకటి రాగి సాగుచేశారట. సమష్టిని ఆయిలింజన్ల బిల్లులు చెల్లించి, మిగతా ఫలసాయం అందరూ పంచుకున్నారట. అంతే దెబ్బ! మళ్ళీ ఇంతదాకా వాళ్ళా పొలాన్ని సాగుచేసిన పాపాన పోలేదు.

ఎందుకు చెయ్యలేదయ్యా అని విచారిస్తే రెండేళ్ళతరువాత ఐదుమోటార్లు, నాలుగు ఆయిల్ ఇంజన్లు సమితి అధికారులు స్వాధీనం చేసుకున్నారని ఆ సంఘసభ్యులు చెప్పన్నారు. గొట్టాలు గిట్టాలేకాదు; కడకు రేకులు దూలాలుకూడా ఊడబెరుక్కొని పోయారట. ఇక మిగిలిన మోటార్లు, ఇంజన్లుకూడా సక్రమంగా పనిచేయడం లేదట. ఏడాదిపున్నభూమి సాగుచెయ్యకుండాపుండడం మనస్కరించక, ఈ నెలాఖరులోగా దానిని సాగుచెయ్యాలనుకుంటున్నారు. అప్పటికైనా కరెంటివ్వి నీటి సదుపాయం కలగజేస్తారో లేదోనని సందేహిస్తున్నారు.

ఇక ఖర్చుసంగతికొస్తే- ఈ క్షేత్రానికి మొత్తం 2 లక్షలా 50 వేలు ఖర్చుచేసినట్లు అధికారులు చెప్పారట కానీ, అంత ఖర్చు అయివుండదు; మహా ఆయితే యాభైఅరవై వేలకు మించి వుండదని వాళ్ళు చెప్పారు. మొత్తం ఏడు షెడ్లు కట్టించారట; వాటిలో మూడు సభ్యుల చేతనే కట్టించారట. ఆ మూడింటికీ ఆయిన ఖర్చు యిస్తామన్నారట కానీ ఈనాటివరకు ఉత్తచేతులేనట. ఇప్పుడా మూడు షెడ్లే మిగిలాయి; మిగరావాటి సామానంతా ఊడబెరుక్కొని పోయారట. 'పైరు పెట్టుకుంటాము; కరెంటిస్తాం'డని రెండేళ్ళనుంచి అధికారులచుట్టూ తిరుగుతుంటే, కరెంటుల్లిదా, బ్యాంకు బుదాబు చెల్లించాలి; అవి పడలేదాకా సాగుగీగు లేదు పొమ్మని సమాధానమట. ఇదీ సంగం సంగతి.

ఇక రాపూరు తాలూకా గుండవోలు నుంచి శ్రీమలిరెడ్డి జయరామరెడ్డి అందచేస్తున్న సమాచారం చూడండి.

గుండవోలు సహకార వ్యవసాయ క్షేత్రానికి ఇచ్చిన పొలంలో చాలాభాగం నిరుపయోగాలట. కొంత మంచి భూమి వుంటే అదీ యిప్పుడు బీడుగా వుందట. దాన్ని ఒకసారో రెండుసార్లో సాగుచేసి. తర్వాత తిలోదకాలిచ్చారేట. బావులు సగం త్రవ్వి వదలేశారట. అవి విరిగబడ్డాయట. ఆయిలింజన్ల విడిభాగాలు ఆయిపులేకుండా పోయాయట. షెడ్డుకు ఇనుముగా యిచ్చిన ఇనుప బోసీలు పీటల్లో పడివున్నాయట.

ఈ క్షేత్రానికి గవర్నరు సమక్షంలో స్త్రీయభర్తివ్వారట. ఐతే ఇప్పటిక్షేత్రాల్ని పెరుక్కొనిపోయారట! తిర్వాత కొంతకాలానికి ఒకో లేదోయిస్తే. పశువులు పాల్ని గుట్టు దవ్వలూకుండా అమ్ముకొన్నారట.

కాపులకింద పెయ్యమని ఐదు పేరు విమ్మమొక్కలిచ్చారట అందులో ఒక్కటీ బ్రతకలేదట. మళ్ళీయిస్తే మళ్ళీ దద్దాయల అనే అదునులో రైతులు సొంతంగా తెచ్చివేసుకున్న మొక్కలు మాత్రం ఏపుగాపెరిగి పలికానికి సిద్ధంగా వున్నాయట. కానీ వ్యవసాయ క్షేత్రంలలోమాత్రం ఎందుకు చచ్చాయి? సాగు సరిలేకనా? లేక నాణికరం మొక్కలు రావడంవల్లనా? ఈ వ్యవసాయక్షేత్రం ప్రారంభం కాకముందే కొంతమంది హరిజనులు సొంతంగా విమ్మతోటలు వేసుకొనివుంటే, వాటికి ఆర్థిక సహాయం చేకూర్చలేక వాల్ని వ్యవసాయ సంఘాల పరిధిలోకి తెచ్చారట. అవిమాత్రం కాగున్నాయని ఆయన రాస్తున్నారు.

గొర్రెల బర్రెలనుగూర్చి ఒకటి రెండు ఉదాహరణలు — ఆవిరేపల్లి వ్యవసాయ సంఘంలోని గిరిజనులకు గొర్రెలిచ్చినట్లు లెక్కల్లోవుంది! కానీ వాళ్ళను విచారిస్తే గొర్రెలేదు, గొర్రెతోకా లేదన్నారు.

సిద్ధీపురం వ్యవసాయ సంఘంలో ఎన్ని బర్రెలిచ్చినట్లు లెక్క రాసుకున్నారో తెలియదుకానీ ఆరు బర్రెలకు ఒక్కొక్కదానికి రు 800 లిచ్చారట. ఏమిదివందలిచ్చినమేమిటి? ఏ లెక్క ప్రకారం యిచ్చారు? గొర్రెల మేకల ఆసలివ్వలేదట.

పాఠకులు ఇంకా పూర్తి వివరాలతో సమగ్రంగా రాస్తే పైవారం ప్రచురిస్తాము.

—గోపాలకృష్ణ

★

సిండికేట్ బ్యాంక్

నెల్లూరు మెయిన్ బ్రాంచి - నెల్లూరు.

వేలము ప్రకటన

ఇందుమూలముగ తెలియజేయడమేమనగా, ఇండస్ట్రియల్ ఎస్టేటు, నెల్లూరులోగల వేలక్ ఎలక్ట్రిక్ ప్రైవేట్ లిమిటెడ్ వారి ఆవరణలో ఉంచబడిన ఈ దిగువ కనబరచబడిన అంబాసిడర్ కార్లు "ఉన్నది ఉన్నట్లుగా" తే 24—12—1979 ది సోమవారము మధ్యాహ్నము 2 గంటలకు సదరు ఆవరణములోనే బహిరంగముగా వేలము వేయబడును.

— వేలమువేయు వాహనముల వివరములు —

A P N	7801
A P N	7802
A P N	7803
A P N	7804
A P N	7805

వేలములో పాల్గొనగోరు కొనుగోలుదారులు బ్యాంకు వ్యాపార వేళలయందు ఈ క్రింది సంతకముదారుని ముందుగా సంప్రదించి వేలముయొక్క షరతులు మరియు నిబంధనలు తెలుసుకొనవచ్చును. మరియు వేలముకొరకు కేటాయింపబడిన పై నుదహరించిన వాహనములను పరీక్షించుకొనవచ్చును.

(ఎ) వేలములో పాల్గొనగోరువారు రూ. 1000/- ధరావత్తు ముందుగా చెల్లించవలయును.

(బి) వేలము పాడిన తర్వాత కొనుగోలుదారుడు పాట పూర్తి మొత్తము వెంటనే చెల్లించవలయును. లేనియెడల పైనుదహరించిన ధరావత్తు రూ. 1000/- వాపసు యివ్వబడదు.

(సి) ఏ కారణము తెలుపకయే వేలము వాయిదా వేయుటకుగాని, నిలిపివేయుటకుగాని, ఆమోదించుటకుగాని, తిరస్కరించుటకుగాని ఈ క్రింది సంతకముదారునికి హక్కు యుగలదు. ఈ విషయమై ఎలాంటి ఆక్షేపణలు స్వీకరించబడవు.

నెల్లూరు (ఆం.ప్ర) 1-12-79 —మేనేజర్.

పంచాంగం

ధనుర్మాసం

పండుగనెల

డిశంబరు 17 తేదిమొదలు జనవరి 14 తేదివరకు ధనుర్మాసం.

మూలకార్తె

డిశంబరు 16 తేది పగలు గం 3.24 నిమిషములకు మూలకార్తె ప్రవేశం, వర్జంరాశి.

డిశంబరు తిథులు

15	శని	ఏకాదశి	మ. 12_28	గం.వ.
16	ఆది	ద్వాదశి	మ. 1_34	,,
17	సోమ	త్రయోదశి	మ. 2_06	,,
18	మంగళ	చతుర్దశి	మ. 2_25	,,
19	బుధ	అమావాస్య	మ. 2_04	,,
20	గురు	శుద్ధపాడ్యమి	ను. 1_14	,,
21	శుక్ర	విదియ	మ. 11_59	,,

—నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి.

★

పొలం అమ్మబడును

మైపాడురోడ్డు, 4 వ మైలు, నాలుగవ ఫర్లాంగు నిడిమునిలి పోయేరోడ్డు సమీపములో 40 ఎకరముల పొలం. 5 ఫిల్టరు పాయింట్లు కలిగి 3 కార్లు పంట పొలము. ఆకుతోటలు, అరటితోటలుకూడా వేసుకొనవచ్చును. అందులోనే 8 అంకణముల మిద్దెయిల్లు, 10 అంకణముల కొట్టము, 150 అంకణముల ఖాళీస్థలంతోటి అమ్మబడును.

—వివరములకు—

పాక్కిరెడ్డి శేషురెడ్డి

ఫోన్ : 950

అల్లీపురం - నెల్లూరుజిల్లా

సంగీత దర్శకత్వంకూడా వేలంవెర్రి అయిపోయింది!

నేడు తమిళంలో ఎవరూ ప్రజాదరణ నమాభవిస్తున్న కొద్ది మందిలో సంగీత దర్శకుడు ఇళయరాజా ఒకరు. ఏ చిత్రం తీసుకున్నా, సంగీతం ఎవరు అని అడక్కుండానే "ఇళయరాజా" పేరు బాటి కాయంత అక్షరాలతో అచ్చు వేస్తున్నారు తమిళ చిత్ర నిర్మాతలు. ఇళయరాజా సంగీతం అందించిన ప్రతి తమిళ చిత్రంలో కనీసం రెండు హిట్ పాటలైనా వుంటాయని ప్రతీతి. ఒకప్పుడు తమిళ చిత్ర రంగాన్ని మకుటంలేని మహారాజాగా ఏలిన యం. యస్. విశ్వనాథన్ కూడా ఈ రోజు సినిమా వెతుక్కోవలసినవచ్చే ప్రవాహాన్ని కల్పించింది ఈ "ఇళయ రాజీయం". ఈయన సంగీతంలో ఏం మహత్తు వుందో గానీ, ఇళయరాజా మ్యూజిక్ అనేసరికి హాళ్లో చప్పట్లు, ఈలలు! తమిళంలో ఇంతటి పలుకుబడి గడించిన సంగీత దర్శకుడు తెలుగులో ఎందుకనో పేరు సంపాదించలేకుండా పోతున్నారు! ఇళయరాజా సంగీతం సమకూర్చిన ఏ తెలుగు చిత్రమూ ఇంతవరకూ గొప్పగా ఆడలేదు. దీనికి కారణం భాష వేరుకావడమా? అదే నిజమైతే, తెలుగు వాతావరణాన్ని, సహజత్వాన్ని వాళ్ళదగ్గర తెల్సుకుని, ఆ తర్వాత తదనుగుణంగా ట్యూన్స్ చెయ్యొచ్చుగదా? అల్లా చేయడం తనకు అగౌరవం అని ఇళయరాజా అభిప్రాయమా? అందుకే శ్రేయోభిలాషులు ఇళయరాజాకొక సలహా ఇస్తున్నారు- భాషను బట్టి బాణీ మార్చు, రాబట్టిన కుండేటికి మూడేకాళ్ళు అనే సిద్ధాంతాన్ని మానెయ్.

అనవంలో ఇళయరాజా రాజైతే, తెలుగులో చక్రవర్తి సామ్రాట్టు. చక్రవర్తి బాణీలు హాట్ కేక్స్ లా సేల్ అయిపోతున్నాయి నేడు. ఆయనిచ్చే సంగీతం కాపీయే కావొచ్చు లేక స్వంతమే కావొచ్చు కానీ, ట్యూన్స్ లో ఏదో కొంత వెరైటీ చూపెడుతున్నారు గనుకనే నిర్మాతలు, ప్రేక్షకులు ఆయనకి స్వాగతం చెబుతున్నారు. సంగీతం వల్లనే కొన్ని చిత్రాలు బాగా ఆడాయి అని ఆ మధ్య కె. వి. మహదేవన్ నిరూపిస్తే, ఇప్పుడు చక్రవర్తి ఋజువు చేస్తున్నాడు. చక్రవర్తి రేటు కూడా పెరిగింటున్నారు.

మా మద్రాసు సినిమా లేఖరి
విజయమ్

ఎందుకు పెంగదు? ఎందుకు పెంచకూడదు? రేటుకు తగ్గ ఫలితాన్ని ఇస్తానని గ్యారంటీ బాండు గనుక రాసివ్వగలిగితే ఆయన అడిగే రేటుకన్నా మరో అయిదో, పదో ఎక్కువిచ్చినా నష్టంలేదు. కానీ అదే కుదరదు. ప్రతి చిత్రానికి మంచి సంగీతాన్ని ఇవ్వాలని కోరుకుంటాడు ప్రతి సంగీత దర్శకుడు. కానీ ట్యూన్స్ కుదిరి చావాలిగా? చూద్దాం "చక్రవర్తియిజం" ఎంతకాలం వుంటుందో?

మరొక హాసన్

కమల్ హాసన్, చారుహాసన్, చంద్రహాసన్ ఈ ముగ్గుర్ని హాసన్ బ్రదర్స్ అంటూంటారు, ఈ ముగ్గురిలో కమల్ తప్ప మిగిలినిద్దరూ మధ్యవయస్కులు. చారుహాసన్ కు 40_50 మధ్య, చంద్రహాసన్ కి 35_45 మధ్య, కమల్ హాసన్ కి 25_35 మధ్య వయసుంటుందని నా అంచనా. ఈ హాసన్ ఫ్యాక్టరీ నుంచి చంద్రహాసన్ అనే కమల్ సోదరుడు తొలిసారిగా వెండితెరకు పరిచయం కాబోతున్నారు. తెలుగువాడు కానీ తమిళుడు అయిన రుద్రయ్య దర్శకత్వం వహిస్తూ నిర్మిస్తున్న 'నన్ను తీమించురాజా' వర్ణ చిత్రంలో కమల్ హాసన్ తో బాటు చంద్రహాసన్ కూడా ఒక ముఖ్యపాత్రను ధరిస్తున్నట్లు తెల్సింది. "నాకు పోటీ మా అన్నగారే అవుతారేమో!" అని జోక్ చేశాడు కమల్ ఈ విషయాన్ని గూర్చి ప్రస్తావించినపుడు [illegible]! అయినా ఆశ్చర్యపడనక్కర్లేదు. లెటజ్ హోప్ ఫ ది బెస్ట్ ఆవ్ చంద్రహాసన్.

రౌడీరాముడు - కొంటెకృష్ణుడు

ఇది ఎన్. టి. రామారావుగారు కె. రాఘవేంద్రరావు దర్శకత్వంలో నిర్మిస్తున్న చిత్రంపేరు. టైటిల్ చూస్తే చాలా పొరుగ్గా వున్నట్లనిపించినా, ఇందులో ఇద్దరు హీరోలు నటిస్తున్నారు గనుక దాని మీదవ్యాఖ్య అనవసరం. 'రౌడీరాముడు'గా ఎన్. టి. ఆర్, కొంటెకృష్ణుడుగా బాలకృష్ణ; వారికి జంటగా శ్రీదేవి, రాజ్యలక్ష్మి నటిస్తున్నారు.

రుద్రయ్యతో శ్రీదేవి

"కటకటాల రుద్రయ్య" కృష్ణంరాజు సరసన తొలిసారిగా శ్రీదేవి నటించే అవకాశాన్ని నాయు శేషగిరిరావు కల్పిస్తున్నారు. కానీ ఒక్కటే సందేహం ఆ ఎత్తయిన భారీ విగ్రహంముందు ఈ చిన్నపిల్ల నిలబడుతుందా! గ్లామర్ తో కవర్ చేస్తుందిలే. పొట్టిపిల్ల జయచిత్ర మెప్పించగాలేంది, పొడుగుపిల్లకేమొచ్చె!

ఢిల్లీలో ఆకలిరాజ్యం

బాలచందర్ కొత్తచిత్రం 'ఆకలిరాజ్యం' షూటింగు ఈమధ్య ఢిల్లీ, ఆగ్రా, ప్రాంతాలలో జరిగింది. దీంట్లో కమల్ హాసన్, శ్రీదేవి నటిస్తున్నారు. మాటలు: గణేష్ పాత్రో, పాటలు: ఆత్రేయ, సంగీతం: ఎం. ఎస్. విశ్వనాథన్ నిర్వహిస్తున్నారు.

అయితే 'ఆకలిరాజ్యం' అని పేరుపెట్టి షూటింగుకోసం ఆర్భాటంగా ఢిల్లీకి పోవడమేమిటన్నది మనకర్థంకాని విషయం.

గయ్యాళి గంగమ్మ

ఇటీవల కొంచెం తెరమరుగున పడిన నటి సూర్యకాంతంకు సరైన పాత్ర దొరికింది. గయ్యాళిగంగమ్మలో! తిరుపతి ఇంటర్నేషనల్ వారు నిర్మిస్తున్న ఈ చిత్రంలో ఆమె టైటిల్ పాత్రను పోషిస్తున్నది. గయ్యాళి గంగమ్మకు గంగిగోవు వంటి భర్తగా నాగభూషణం నటిస్తున్నారు. రజని, చంద్రమోహన్ నాయికానాయకులు. పూర్తిగా నవ్వుల జల్లులతో నిండిన ఈ చిత్రదర్శకుడు బీరం మస్తాన్ రావు. సంగీతం- చక్రవర్తి.

మాలతి మరణం

పాతాళభైరవి కళానాయికగా తెలుగు ప్రేక్షకుల హృదయాలను రంజింపజేసిన ఒకనాటి మేటినటి మాలతి ఇటీవల మరణించింది. ఒక థియేటర్ గోడకూలి, ఆ శిథిలాలక్రిందపడి నలిగిపోయింది పాపం!

మాయగాడు

విజయవాడ ప్రాంతాల్లో పర్యటనలో

_కొరవ 11వ పేజీలో

పౌరాణికాలు తప్ప సాంఘిక నాటకాలు వేసేవారే లేరు!

నాటకాలు క్రమక్రమంగా [illegible] వెళ్లిపోతున్నాయి. సినిమా మార్కెట్ల [illegible] ముందు, నాటకం [illegible] వెలవెల పోతున్న రోజులివి. కళాకారులతో, ఉత్సాహంతో, చిత్తశుద్ధితో నాటకం వేసేవారు ఇప్పుడు చాలా అరుదు. ఒకవేళ అటువంటి ప్రయత్నం చేసినా ప్రోత్సాహమిచ్చే ప్రజలేరు.

నాటకం వేయడం చాల శ్రమతో కూడిన పని. కేవలం డబ్బేకాదు-ఆస్తకరాలు, ఎనలేని శ్రద్ధ, శ్రమ తీసుకోకపోతే నాటకం రక్తికట్టదు. అంత శ్రమ తీసుకుని నాటకంవేస్తే, మిగిలేది ఆ శ్రమే!

ఇటువంటి పరిస్థితులలో ఎవరుమాత్రం సాహసంచేసి సమగ్రమైన, [illegible] నాటకాన్ని ప్రదర్శించగలరు! అందువల్లనే నాటకాలు క్షీణించి పోతున్నాయి. నాటి [illegible] మనకు [illegible] పోతున్నది.


తెలుగు నాటకరంగానికి క్షీణకాలం మొదలైనట్లనిపిస్తుంది. పాశ్చాత్య [illegible] ఎంతటివ్యామోహం [illegible] వేస్తుండేది [illegible] వ్యామోహం నాటకసమాజాలు [illegible] సాంఘిక నాటకాలు ప్రదర్శిస్తేనే [illegible] ఇప్పుడు తిరిగి [illegible] కావడంలేదు. అసలు సాంఘిక నాటకాలు కేవలం పోటీ పరిషత్తులకే పరిమితమై పోవడంతో వాటి ప్రాముఖ్య ప్రయోజనమే నశించి పోయింది. పోటీల్లో తప్ప, వేరేగా సాంఘిక నాటకం ప్రదర్శించేవారే కరువయ్యారు. ఒకప్పుడు నాటకరంగం సినిమా రంగానికి

నాటక సమీక్ష

తొలిమెట్టుగా ఉపయోగపడుతుండేది. ఆ [illegible] యూనివర్సిటీల్లో ఉండేది: కొందరు అందువల్లనైనా నాటకాలమీద శ్రద్ధ చూపుతుండేవారు. కానీ ఇప్పుడదీ పోయింది. అసలు ఇప్పటి సినిమా దర్శకులకు నాటకాలను గూర్చి తెలుస్తేనా, నాటకరంగం నుంచి నటుల్ని ఎన్నుకోడానికి! ఈ [illegible] సినిమా రంగం నాటకాలను చావుదెబ్బ కొట్టింది.

పౌరాణికాలు మాత్రం మిగిలాయి. అయినా [illegible] నాటి [illegible]

_కొరవ 11 పేజీలో



ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీబోర్డువారిచే ఆమోదింపబడినది.
ప్రాతినిధ్యములేని ప్రాంతాలలో డీలర్‌షిప్పుకొరకు అనుభవముగల డీలర్లనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

భవన నిర్మాతలు ఎన్నుకునేది



చార్మినార్ ఆస్‌బెస్టాస్ సిమెంట్
డోరియా రేకులు
○ మన్నికైనవి
○ వాతావరణంవల్ల చెక్కు చెదరనివి
○ అగ్నిని నిరోధించగలవి
○ అదా అయినవి
హైదరాబాద్ ఆస్‌బెస్టాస్
అత్యధికంగా అమ్ముడుపోతున్న, ఎక్కువగా కోరబడుతున్న భారతదేశపు ఆస్‌బెస్టాస్ సిమెంట్ ఉత్పాదనలు

★ M/s బంగుటూరి గురువయ్య అండ్ కో; కావలి నెల్లూరుజిల్లా
★ M/s ఎం రామకృష్ణారెడ్డి అండ్ కో. గూడూరు పెద్ద వీధుకూరా. గూడూరు. నెల్లూరుజిల్లా.
★ M/s ఎ. వెంకటేశ్వర్లు అండ్ సన్సు, ట్రంకురోడ్డు, నెల్లూరు ఫోన్: 2
★ M/s లక్ష్మి ట్రేడర్ కో; సంతపేట, నెల్లూరు
★ M/s రహీం టింబర్ డిపో; స్టాండులరగ్గం, వాయిదుపేట, నెల్లూరుజిల్లా
★ M/s వాసిరెడ్డి పేరయ్య, సంతపేట, నెల్లూరు
★ M/s దేవిరెడ్డి సుబ్బేశ్వర్ రెడ్డి కోవూరు, నెల్లూరుజిల్లా
★ M/s రావ్ అండ్ కుమార్ 9-238 ట్రంకురోడ్డు, నెల్లూరు
★ M/s సప్తాద్రి ఏజెన్సీస్ 608.10 శ్రీనివాస అగ్రహారం, నెల్లూరు

ఎన్నికల ముచ్చట్లు

(2 పేజీ తరువాయి)

గెలిస్తే, గెలిస్తే కాబోయే ప్రధాని జగ్జీవన్ రాం సొంతరాష్ట్రం. అందువల్ల దీనికి సహజంగా మంచి ప్రాధాన్యమే వుంటుంది. అయితే ఈసారి ఇక్కడ కులతత్వం వికృతమైన ప్రభావం కలిగివుంది. కర్పూరీ ఠాకూర్ రిజర్వేషన్ల పేరుతో రేపిన కుల కల్లోలాలు, ఆ తర్వాత చెలరేగిన మత కలహాలు రాష్ట్రాన్ని ఒక ఊపు ఊపాయి. ఇప్పుడు ఆ రాష్ట్రం భయంకరమైన కరువుతో సతమతమవుతున్నది. పేదలు, వంటలు ఎండిపోతున్నాయి. దీజిల్ ఆయిల్ దొరకడంలేదు. వీటన్నిటితో ప్రజలు నిస్పృహ చెందివున్నారు, ఎన్నికలలో వారికి ఆసక్తిలేదు.

అయితే జగ్జీవన్‌రాంకు హరిజన గిరిజనాది వర్గాలలో వున్న పలుకుబడి ఎన్నికల్లో ప్రధానపాత్ర వహించబోతున్నది. కాని, ఆయనతో ఆయన కోడలే విభేదించడం వ్యక్తిగతంగా ఆయన కు మంచిపేరు తెచ్చేదిగా లేదు. శృంగారలీలలు, జగ్జీవన్‌రాం ప్రతిష్ఠను దిగజార్చేస్తున్నాయి.

బొగ్గు గనులలో గూండాల స్వైర విహారం, గని కార్మికుల పక్షం తీసుకొన్న ఆతలాకుతలం చేస్తున్నది. శాంతి భద్రతలు లొత్తుగా అదుపులో లేవు. పోన్నటి ప్రభావం ఎన్నికల మీద పడకతప్పదు.

గత ఎన్నికలలో ఇక్కడ కాంగ్రెస్ పూర్తిగా తుడిచి పెట్టుకొని పోయింది. అయితే జనతాలో చీలికవచ్చి అదే వ్యక్తులు ఇప్పుడు ముఖాముఖి తలపడుతుండడం వల్ల జనతా ఓట్లు బాగా చీలిపోరాయి. ఇది ఇందిరాకాంగ్రెస్‌కు అనుకూలతను సృష్టిస్తుంది.

ఈ రాష్ట్రంలో మొదటిస్థానం లోక్‌దళ్‌ది. మాజీ ముఖ్యమంత్రి కర్పూరీ ఠాకూర్ పలుకుబడివల్ల ఉత్తర బీహార్‌లోని వెనుకబడిన తరగతుల ఓట్లు (38 శాతం) అధికభాగం లోక్‌దళ్‌కు లభించనున్నాయి. ఈ రాష్ట్రంలో సి.పి.ఐ, లోక్‌దళ్‌లు కలిసి పోటీచేస్తున్నాయి. వ్యవసాయ కూలీలు, పారిశ్రామిక కార్మికులు, గని కార్మికులలో ఈ పార్టీకి మంచి పలుకుబడి వుంది. ఈ ఆధారంతో లోక్‌దళ్ కనీసం 16 సీట్లయినా సంపాదిస్తుందని, సి.పి.ఐ. కూడా వరొక పదింటిని చేజిక్కించుకోవచ్చునని పరిశీలకుల అంచనా.

ఢిల్లీలో ద్విముఖ పోటీ

దేశరాజధానిగా ఢిల్లీకి మంచిప్రాధాన్యం వుంది. దేశంలోవున్న వాతావరణానికి ఈ ఏడునియోజకవర్గాల నగరం ప్రతిబింబంగా వుంటుంది. కుల, మత ప్రాబల్యం ఎన్నికలలో అతి తక్కువగా వుండే ఈ రాజధాని నగరం జనసంఘానికి కంచుకోట. 1967లో జనసంఘం అభ్యర్థులు ఆరు సీట్లను గెల్చుకొన్నారు. అప్పటి కాంగ్రెస్ అభ్యర్థి బ్రహ్మప్రకాశ్ ఒక్కడే జనసంఘం మీద గెలపొందాడు. 1971లో మళ్ళీ కాంగ్రెస్ జనసంఘం మీద కసి తీర్చుకొన్నది. ఆ ఎన్నికలలో మిగతా ఉత్తర భారతదేశమంతా వీచినట్లే, ఢిల్లీలో కూడా ఇందిరమ్మ గాలి బలంగా వీచింది. అందువల్లనే ఏడు స్థానాలూ కాంగ్రెస్ పరమయ్యాయి. 77లో పరిస్థితి వచ్చి ఉత్తర భారతానికి దీటోనే, ఏడు సీట్లూ పోయాయి.

అయితే ఈసారి పరిస్థితి వేరు. జనతా రెండేళ్ళ పాలనలో, ఆ పార్టీ నాయకులు ప్రవర్తించిన తీరు, తరచుగుట్టించే ఫిరాయింపులు, ముఠా కొట్లాటలు, ప్రభుత్వ వైఫల్యాలు....ఇవన్నీ ఢిల్లీ నగరవాసులు చాలా దగ్గర నుంచి చూశారు. అందువల్లనే వారిప్పుడు జనతాను అసహ్యించుకొంటున్నారు. దాని నాయకులను అస్పృశ్యులుగా పరిగణిస్తున్నారు, సమర్థవంతమైన పటిష్ఠమైన ప్రభుత్వాన్ని అందించగల పార్టీ కోసం వారు ఎదురు చూస్తున్నారు.

జుమ్మా మసీదు ప్రాంతంలో సంజయ్ గాంధీ చేయించాడనిచెప్పబడుతున్న టర్క్‌మెన్ గేట్ ధ్వంసాన్ని మించిన అంచనాలను ఢిల్లీవాసులు అనుభవించినందువల్ల, ఎన్నడూ లేనటువంటి నేరాలను, రక్షణలేని పరిస్థితిని అనుభవిస్తున్నందువల్ల వారు ఈసారి జనతాను పూర్తిగా తిరస్కరిస్తారని రాజకీయ పండితుల భావన.

ఈ పరిస్థితిని ఇందిరా కాంగ్రెస్ తనకు అనుకూలంగా త్రిప్పుకొంటున్నది. ఇక్కడ మొదటిపార్టీ ఇందిరా కాంగ్రెస్, వరికిపోటీ జనసంఘం-జనతారూపంలో. న్యూఢిల్లీ నియోజకవర్గంలో ఈ విషయం స్పష్టంగా కన్పిస్తున్నది. ఈ నియోజకవర్గం నుంచి వాజ్‌పాయ్, సిద్ధార్థ తలపడుతున్నారు. ఇద్దరూ జాతీయ నాయకులే. వారివారి పార్టీలలో విశిష్టమైన పలుకుబడి గలవారే. అందువల్ల ఈ పోటీ వసందుగా వుండబోతున్నది.

ఇక లోక్‌దళ్ - ఢిల్లీలో ఈపార్టీకి పునాదులే లేవు. కార్యకర్తలు బలంగానీ, స్థానికంగా పలుకుబడి గలిగిన నాయకులుగాని లేరు. అందువల్ల ఇక్కడ ఈ పార్టీ పూర్తిగా దెబ్బతినే అవకాశం ముస్తుందనిపిస్తున్నా, పోటీ జనతా, ఇం. కాం. ల మధ్యనే వుండబోతున్నది.

మిగతా రాష్ట్రాల గురించి మరుసారి.

★

పెండ్లిండ్లు

(4 వ పేజీ తరువాయి)

కాలేజి స్థాపకప్రముఖులైన శ్రీ సి. వి. సుబ్బారాయుడుగారికి పత్రికారంగం అంటే ఇష్టం: దాను ప్రారంభించే సంస్థలకు ఆ పేరు పెట్టుకుంటారు కూడా.

ఆ నిర్మాణశీలి, సంస్కారమూర్తి, స్వయంప్రతిభతో ఉన్నతస్థితికి వచ్చిన మినిసిపాలిటీలో ఉద్యోగం చేస్తున్న ఆయన శ్రీ సుబ్బారాయుడు కుమార్తె విజయలక్ష్మి (బి ఎ)కి: కర్నూలు గవర్నమెంట్ కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ గుంటూరు ఇవ్వాళాస్వామి గుప్త కుమారుడు వి. సుబ్రహ్మణ్యగుప్త వికాం కు 30 తేదీ శ్రీశైలంలో వివాహం జరిగింది.

ఈ సందర్భంలో శ్రీ సుబ్బారాయుడు 8 తేది నెల్లూరులో జేసీ విందులో చాలా చాలా సాహిత్యసంపద జరిపారు. ఒక దళిత మంది కవులు సన్మానించుకోవడం, అంతేకంటే తల్లాదివల్లి శ్రీ పి.వి. రంగారెడ్డి, ఎస్. ఎ. శ్రీ ఎ. రాముడు ఈ కార్యక్రమంలో పాల్గొనడం, డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి లేదా లక్ష్మీనరసారెడ్డి, వాకాటి పంటిపతిరెడ్డి కామిరెడ్డి ఆర్కోషణవ్య గారలు విందులో వచ్చిన అతిథులు (బహుశా తక్కువ మహాసభలూరయా ఆప్రధాన అతిథులు కాకపోవచ్చు ఆహ్వానించినవారి పద్ధతులు) కావడం విశేషం. ఒక చిన్న సందర్భాన్ని పెద్దగా వద్దివిరియోగి చూకోవడం అందరికీ చేతగాదు. అదే సుబ్బారాయుడుగారి ప్రత్యేకత.

ఇస్కపాళం వివాహం

ఇస్కపాళెం వాసి, చైతన్యవంతుడు, రైతుబిడ్డలు వెళ్లాగమోటంగా గట్టిగా ఎదుగుదిట్ట చెప్పుకోదగినరైతు శ్రీ దేవన్న రాధాకృష్ణారెడ్డి కుమారుడు, విద్యార్థులకు కిదర్పి సాధులు, నెల్లూరికిలి సంపత్ కుమారరెడ్డికి బి ఎస్‌సి, ఎం. ఎ. ఎల్. ఎల్. బి. (ఆనర్స్), పాపిరెడ్డిపాళెం శ్రీ కోడూరు సీతారామరెడ్డి కుమార్తె సుధారాణికి 6 తేది శ్రీ కస్తూరి దేవి విద్యాలయంలో వివాహంజరిగింది.

మద్రాసు పెండ్లి

'రూపశిల్పి', అంటే సినిమా ఆర్ట్ డైరెక్టరు శ్రీ కుమార్ కుమార్తె అరుణ, శ్రీ వి. కె. విశాల్‌ను పరిణయమాడిన సందర్భంలో, 28 తేది 'రిసెప్షన్' జరిగింది. మనకు రెండూ ప్రాప్తం లేదు.

ఋచ్చి పెండ్లి

ఋచ్చిరెడ్డిపాళెం శ్రీ రామిరెడ్డి శంకర రెడ్డి కుమార్తె సుజాతకు మద్రాసు శ్రీ పి.పుర పోర్ట్ మరెడ్డిపుత్రుడు సుధాకరరెడ్డికి 20 తేది ఋచ్చిగోపాల్‌లో కళ్యాణంజరిగింది.

పొట్టిపూడి పెండ్లి

పొట్లపూడి మిత్రుడు శ్రీ బాలంరెడ్డి వేణుగోపాలరెడ్డి కుమారుడు శ్రీనివాసులు రెడ్డికి, కోవూరు ఆత్మకూరు లక్ష్మీపావరెడ్డి కుమార్తె లిరిషకు 6 తేది కోవూరు సుదర్శన మహల్‌లో వివాహం జరిగింది.

చరిత్రగల సీమ

కృష్ణదేవరాయల తెలుగుదేశం పాలించారు, చిత్తూరుశ్రీకృష్ణ చరిత్రకు చోటిచ్చారు. కాస వాధారంతో ఆత్మకూరును 'చరిత్రగల సీమ'గా నిరూపించిన వసుప్రాప్తమైన నివాస చారిత్రకులు. స్నేహపాత్రులు, శ్రీ వాడింపల్లి కృష్ణారెడ్డి తనకుమార్తె మైత్రేయిని, శ్రీ యడవల్లి హనుమంతరావు కుమారుడు, వి. కామ్. చక్రవర్తి కు వెంకటసుబ్బారావుతో 30 తేది టి.వి.ఎస్. కల్యాణసదనంలో కళ్యాణం జరిపించారు.

★

అస్సాం ఎన్నికలు

(2 వ పేజీ తరువాయి)

వాదులన్నారు. అమెరికాలో రాబర్ట్ ఇంగర్‌సోల్, బ్రిటన్‌లో చార్లెస్ బ్రాడ్లా వారిలో ప్రముఖులు ఒకకాలంగా వీరి ప్రభావం నెమ్మదిగా వ్యాపిస్తూ వచ్చినది. ఇంగ్లండులో థింకర్స్ లైబ్రరీ ద్వారా ఆ ప్రభావం మేధావులందు విస్తరించినది అమెరికాలో, యూరప్‌లో సైన్సులో విశ్వాసముంచి చేయ నాస్తికవాదం సహజీవనం చేస్తూ వచ్చింది. ఎర్రటి ప్రపంచం అనేది ఉద్భవించినతర్వాత ఆ ప్రపంచానికి చెందిన సీమలలో పరిపాలకులు తమ తత్త్వశాస్త్రం నాస్తికులు గనక, ఆ స్తికవాదానికి బలం తగ్గిపోయింది. ఇవన్నటికీ కానవచ్చే ఆస్తిక్యాన్ని తొలగించలేదు. ప్రస్తుతం, రష్యాలో చైనాలో క్రైస్తవాలయాలకు మరింత ఆదరణ వస్తున్నది. ఆస్తికులనే కారణం చొప్పున, అతడిని దాదిచేలదికార్లను సహించరు. ధైర్యంగా విశ్వాసచేస్తే, అట్టి అధికారిని శిక్షించిన దృష్టాంతాలున్నవి.

మనస్వాతంత్ర్య హ్యమం (Rationalist thought) లో ముఖ్యాంశం శాస్త్రీయమైన వైఖరి (scientific temper). ఏ పని మనం చేసినా, ఏ మతాన్ని అనుసరించినా- అది దైవమతమే కానీయండి, బ్రహ్మజ్ఞాన దీక్షయే కానివ్వండి, మతంగాని మతం అనదగినభౌతిక మతమే కానివ్వండి, కమ్యూనిజం వంటి సెక్యులర్ మతమే కానివ్వండి, దివ్య విగ్రహారాధన కానివ్వండి, నాయక విగ్రహారాధన కానివ్వండి, ఒక తత్వారాధన కానివ్వండి -ఏదులోనైనా శాస్త్రీయ దృక్పథాన్ని క్రమంగా అలవర్చుకుని నడుస్తూ వుంటే, మానవం వికసిస్తుంది, ఆలోచన అధికమవుతుంది, వాదం సరసంగా వుంటుంది, పిడివాదం సమసిపోతుంది, కడకు ఆ భావమే, ఆ దోరణే, ఆమార్గమే ఆశ్రయమనితోస్తే, దానికి స్వస్తివాచకం చదవడ మవుతుంది, జ్ఞానయోగి జె కృష్ణమూర్తి కృషి దాంపరకు ఈ కోవకు చెందినది.

° ° °

సాధారణ పరంపరగా వచ్చే మతాన్ని కొన్ని మార్పులతో మానవులు సర్వత్రా అనుసరిస్తూవుంటారు. ఒకరి మతాన్ని ఒకరు ఆదరించి, అధ్యయనం చేస్తూవుంటే ఏకత్వం - భిన్నత్వంలోనూ కన్పిస్తుంది. నా మతమే గొప్పది, నా దైవమే సర్వశక్తియుక్తుడు అనే కేవలం బలుపుగా, సర్వధర్మ సమానత్వంలోరణి నశించిపోతుంది. చివరకు మానవ్యం అందరు ఆరాధించే ఒక ఉత్తమమైన మతం రూపొందవచ్చు.

• • •

ఇక పోటర్ల సంగతి. అస్తవ్యస్త వ్యవహారం దినచర్యగా రాజకీయపక్షాలనే వారికి స్థిరమైనది ఇటువంటి పార్టీలకు వోటువేసి ఏం లాభం-అనే భావం అందరిలోనూ వస్తున్నది.

చైతన్యంగల వోటర్లు పార్టీల అభ్యర్థులను నిరాకరిస్తే ఆశ్చర్యంలేదు. చైతన్యం పొందిన వోటర్ల ఉద్యమం బలంగా నిర్మాణం కాలేదు. కాని, చిన్నమాత్రంగా అక్కడక్కడా వోటర్ల చైతన్యప్రభావం గోచరమవుతుంది.

ఉత్తరోత్తరా దానివలన ఎటువంటి పరిణామం వస్తుందో శ్రద్ధతో గమనించవలసి యున్నది.

★

ఒంగోలు సబ్‌కోర్టులో

O. S. No. 48/75. E. P. No. 74/78.

మక్కెన రాఘవయ్య —డిక్రీహోల్డరు

1. మందువ వెంకటేశ్వర్లు. 2. మందువ సీతారామయ్య- జె. డి. లు

జేడీలు జాయింటు కుటుంబాలాలుగా ఈక్రింది షెడ్యూలు దాఖలా ఆస్తులపై కోర్టువారివలన 24-12-1979 తేదీన వేలంవేయబడును.

షెడ్యూలు :

ఆస్తులపట్టిదాఖలా ఒంగోలు జాయింటు సబ్‌రిజిస్ట్రారులోచేరిన ఏడుగుండ్లపాడు గ్రామంలోని-

2 వ అయిటం:- 120 వ నెం పట్టా దాఖలా సర్వే నెం. 135/1, ఎ 3.66 సెంట్లలో షల్లావారి చేనుకు హద్దులు:- (తూ) ఆలా వెంకటేశ్వర్లు, (ద) మందువ వెంకయ్యచౌదరి, (ప) మందువ వెంకటేశ్వరరావు, (ఉ) మందువ శేషమ్మ, ఈ హద్దులలో ఎ 1.78 సెంట్లు, 0. 719 హె. మెట్ట భూమి-

3 వ అయిటం:- 24 వ నెం. పట్టా సర్వే నెం 101, ఎ 3-35 సెంట్లలో కాటావారి చేనుకు హద్దులు:- (తూ) కారుమూడి శివయ్య, (ద) కరణం శేషమ్మ, (ప) దర్గామాన్యం, (ఉ) దొంక, ఈ హద్దులలోని ఆస్తి పట్టి ప్రకారం ఎ. 1.67 సెంట్లు ఇ సి ప్రకారం ఎ 1.60 సెంట్లు-

4 వ అయిటం:- పట్టా నెం. 271/1 ది సర్వే నెం. 30/1 ఎ కు కరణంవారి చేను ఎ. 1.40. పూరానెం-

5 వ అయిటం- దిటో పట్టా, సర్వేనెం. 38/13, ఎ 6.40 సెంట్లలో కరణంవారి చేను ఎ. 1.56 సెంట్లకు హద్దులు:-(తూ) దండు రామకృష్ణారెడ్డి, (ద) ఎ. మహాలక్ష్మమ్మ వగైరా, (ప) దొంక, (ఉ) 6 వ అయిటం

6 వ అయిటం:- 101 నెం పట్టా, సర్వే నెం- 37/1 ఎ- ఎ. 1.47 సెంట్లు మెట్ట పూరానెం-

7 వ అయిటం:- దిటో పట్టా సర్వే నెం- 31/2 బి, ఎ 0.87 సెంట్లు మెట్ట పూరా నెంబరు

8 వ అయిటం:- 127 నెంబరు పట్టా- సర్వే నెం- 199, ఎ- 2.82 సెంట్లలో దాడనచేను ఎ- 1.41 సెంట్లకు హద్దులు:-(తూ) మందవ చినవెంకటస్వామి కుమారుడు వెంకటేశ్వర్లు, (ద) నిమ్మగడ్డవారి మాన్యం, (ప) పుల్లయ్య భూమి, (ఉ) దొంక-

9 వ అయిటం:- 278 నెంబరు పట్టా, సర్వేనెం- 27/3, ఎ- 10.01 సెంట్లలో పెద్దవాని చేను ఎ- 0.70 సెంట్లకు హద్దులు:- (తూ) చుండూరు రామయ్య, (ద) కుంకాల శంకరారెడ్డి, (ప) దిటో (ఉ) చుండూరి రామయ్య

10 వ అయిటం:- 63 నెం-పట్టా సర్వేనెం- 193 ఎ- 2.68 సెంట్లలో చవిటి చేను 0.22 సెంట్లకు హద్దులు:- (తూ) దొంక, (ద) చింతలూరి భూమి, (ప) నాపూరి ఆదెమ్మ, (ఉ) మందబయలు పోరంబోకు-

11 వ అయిటం:- సర్వే నెం-197/13 0-32 సెంట్లు మెట్ట భూమికి హద్దులు:- (తూ) మందబయలు, (ద) దిటో (ప) మందవ వెంకటేశ్వరరావు వగైరా, (ఉ) మేదూరి శ్రీరాములు వగైరా యిందులోని శిథిలమయిన పీలితొట్టితోసహా-

15 వ అయిటం:- దిటో గ్రామంలోని (తూ) ఆలా రమణమ్మ మిద్దె, (ద) బజారు, (ప) జాయింటుదాట, (ఉ) మందువ వెంకటస్వామి యిల్లు, ఈ హద్దులలోని పెంకుటిల్లు, పంచలతోసహా సుమారు 4½ గదులు, (తూ) (ప) ఖాళీస్థలం సుమారు 4½ గదులు వెడల్పు 9 గదులు- 80.21 చమీ- యావత్తుశిష్ట కప్పు కలప సామానులు- ఇందుకు సంబంధించిన సమస్త హక్కులున్ను సహా

16 వ అయిటం:- దిటో గ్రామంలోని (తూ) జాయింటు దాట- (ద) (ప) బజార్లు, (ఉ) మందువ వెంకటరత్తయ్య యిల్లు, ఖాళీస్థలం ఈ హద్దులలోని పెంకుటిల్లు సుమారు 5 గదులు, ఖాళీస్థలం సుమారు 7 గదులు వెడల్పు 12 గదులు- 80.28 చ. మీ- యావత్తుశిష్ట కప్పు కలప సామానులు-

షరా:- వేలం కాలమందు వాది కిమ్మత్తులు, అమీనా కిమ్మత్తు వగైరాలు తెలుపబడును. వేలం వాయిదా తేది తే 24-12-79 further Hearing 31-12-79-

యిలింద్ర శివసాంబమూర్తి,
డిక్రీహోల్డరు తరపు అడ్వొకేటు

నాటకకాలం

(1వ పేజీ తరువాయి)

ప్రదర్శించేవే! ఆ పద్యాలు, ఆ రాగాలు, ఆ వేషాలు, ఆ దృశ్యాలు... అన్నీ పాత కాలం పు పద్ధతులే. [illegible] నాటకాల మీద [illegible] ప్రభావం చాలావుంటుందని ఒకప్పుడు అనుకునేవాళ్లు; కానీ అది ఆ యిప్పుడే పోయింది. పౌరాణిక నాటకాలకు ఒక కళగాకాక, ఒక వ్యాపారంగా, వృత్తిగా స్వీకరించినవారే ఎక్కువ. [illegible] అవింకా బెల్లుడని [illegible]

ఈమధ్య జిల్లా ఆరోగ్య వైద్య [illegible] ఉద్యోగులు టౌనుహాల్లో హరిశ్చంద్ర నాటకం ప్రదర్శించారు. వారిది వ్యాపారం కాదు, కళారాధన, హరిశ్చంద్ర నాటకాన్ని బాగా కుదించి [illegible] గంటసేపు, ఆడే సమయాన్ని బాగా తగ్గించి ప్రదర్శించారు.

అమ్మం నుండి [illegible] నాట్యమండలి వారు వచ్చి సెట్టింగ్స్ వస్త్రాలు వేశారు. చాలా బాగున్నాయని [illegible]

అవని [illegible] వేదిక [illegible] పై [illegible] ప్రవేశించి [illegible]

[illegible] అనల్పరకాలు [illegible] విశ్వామిత్రుడిగా [illegible] బాగా రాణించారు. హరిశ్చంద్రుడుగా [illegible] గోపాల్, [illegible] ప్రకాష్, వి. సుబ్రహ్మణ్యం బాగా చేశారు. చంద్రమతి - శ్రీమతి విమలా [illegible] బాగా నటించింది.

ఈనాటకంలో పార్వతీ సంగీతం [illegible] దర్శకత్వం [illegible] సంగీతం [illegible] నన్నివేశానుగుణంగా [illegible] సంగీతదర్శకుడు. శ్రీ కాశీకి [illegible] ఆయనే నాటక దర్శకుడు కూడా. మాలింగరెడ్డి పాత్రి [illegible] రించిపోయిన [illegible] ఎప్పుగా [illegible]

[illegible] ఉద్యోగులు కేవలం కళా [illegible] ఈ నాటకం [illegible] శ్రీనివాస [illegible] శ్రీ ఎన్. శ్రీనివాసమూర్తి అధ్యక్షుడు, శ్రీ టి. వేణుగోపాల్ కార్యదర్శి.

—దోలేంద్ర

సినిమా

(8 పేజీ తరువాయి)

వున్న ఈ మాటనే పేరుగాపెట్టి శ్రీ టి. కె. తమ్మారెడ్డి ఒక చిత్రం తీస్తున్నారు. మాయగాడుగా చిరంజీవి నటిస్తున్న యీ చిత్రంలో కథానాయిక సీమ. కోతం రాయుడు నిర్మాతే ఈ తమ్మారెడ్డి.

పల్లె నవ్వింది

శ్రీనివాస [illegible] అనే నూతన చిత్రసంస్థ 'పల్లె నవ్వింది' అనే కొత్త చిత్రాన్ని ప్రారంభిస్తున్నది. నూతన [illegible] హీరో.

గిరిబాబు చిచ్చరపిడుగు

నిర్మాత అయిన నటుడు గిరిబాబు తన కొత్తచిత్రానికి 'చిచ్చరపిడుగు' అని పేరు పెట్టారు.

శివమెత్తిన సత్యం

కృష్ణంరాజు స్వంతచిత్రం. శివమెత్తిన సత్యం షూటింగు బృందావన్ గార్డెన్స్‌లో జరిగింది. శారద, [illegible] నటిస్తున్న ఈ చిత్రానికి వి. మధుసూదనరావు దర్శకుడు.

తాండవకృష్ణా తారంగం

శ్రీ నికేతన్ ప్రొడక్షన్స్ వారి కొత్త చిత్రం 'తాండవకృష్ణా తారంగం' షూటింగు పూర్తయింది. పునాదిరాళ్ళు వంటి మంచి చిత్రం తీసిన గూడపాటి రాజ్‌కుమార్ దీని దర్శకుడు. [illegible] మోహన్, నాయికానాయకులు. గొల్లపూడి రామారావు, పి. ఎల్. నారాయణ, తదితరులు కూడా నటిస్తున్నారు.

చేతన మినీ కవితలపోటీ

నెల్లూరు యువసాహితీ సంస్థ 'చేతన' తన తొలి వార్షికోత్సవం సందర్భంగా మినీ కవితల పోటీ నిర్వహిస్తున్నది. [illegible] మంది కవితలకు బహుమతులిస్తారు. కవితాసంకలనంలో ప్రచురిస్తారు. కవితలు, కొండూరి వెంకట సుబ్రహ్మణ్యం, 6/295-1 [illegible], నెల్లూరు-2 అన్న చిరునామాకు డిసెంబరు 31 తేదీ లోగా పంపాలి. చేతన సభ్యులు ఈ పోటీకి అనర్హులు.

నెఫ్జా నాటక పోటీలు

నెఫ్జా నాటక కళాపరిషత్తు పదహారవ వార్షికోత్సవాల సందర్భంగా నాటిక, నాటకం, ఏకపాత్రాభినయ పోటీలు జరుపుతున్నారు. రాష్ట్రస్థాయిలో జరిగే ఈ పోటీలలో ప్రవాసాంధ్రులుకూడా పాల్గొన వచ్చును. పోటీలో పాల్గొనేవారు [illegible] 30 తేదీలోగా దరఖాస్తులు పంపుకోవాలని నెఫ్జా తెలియజేస్తున్నది.

చిరునామా: కార్యదర్శి, నెఫ్జా నాటక కళా పరిషత్, లీలామహల్ దగ్గర, నెల్లూరు-1.



ప్రిల్డ్ రూపంలో లభించే ఒకే ఒక మిశ్రమ ఎరువు



మనదేశంలో మొట్టమొదటిసారిగా మిశ్రమ ఎరువును ప్రిల్డ్ రూపంలో తయారుచేసి రైతులకు అందజేస్తున్నారు. అదే రాష్ట్రీయ కెమికల్స్ అండ్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్ (భారత ప్రభుత్వయాజమాన్యసంస్థ) తయారుచేస్తున్న సుఫల ప్రిల్ 20:20 మిశ్రమ ఎరువు. ఈ ఎరువు వల్ల ఎన్నో లాభాలున్నందువలన ఇది పేరు ఎంతో పేరు సంపాదించింది.

— ప్రిల్డ్ రూపంలో ఉన్నందువలన అవసరమైన పరిమాణంలో నత్రజని, ఫాస్ఫరసు ఇందులో వున్నాయి. భూసారాన్ని ఎక్కువ చేసేటందుకు ఉపయోగపడే కాల్షియం, మెగ్నీషియం, సల్ఫరు కూడా తగుపాళ్ళలో వున్నాయి.

— సుఫల ప్రిల్ 20:20 ఏ పొలంలో నైనా వేయవచ్చు. ఏ పంటకైనా వాడవచ్చు- వరి, పసుపు, పొగాకు, [illegible], మిరప, పళ్ళు, కూరగాయలు ఇతర వాణిజ్య పంటలు ఏవయినా సరే.

— ఈ ఎరువులలో శక్తి తగ్గుతుందనే భయం అక్కరలేదు. ఎందువలననగా ప్రిల్డ్ రూపంలో మరే ఎరువు తయారు కావడంలేదు. ఈ ప్రిల్స్ [illegible] రంగులో వుంటాయి.

— పంట పెరిగినంతకాలం అవసరమయ్యే పోషక పదార్థాలను ఈఎరువు ఇస్తుంది.

— గాలిలోని తేమను పీల్చుకొని గడ్డ కట్టుకుపోయి ముద్దగా తయారు కావడానికిగాని వీలులేకుండా ప్రతి ప్రిల్‌కి ఒక రకమైన పూతపూయబడుచున్నది.

ఆరోగ్యప్రదమైన పంటకు కావలసిన పదార్థాలన్నీ ఇందులో ఇమిడి వున్నాయి.

పొటాష్ అవసరమయ్యే పంటలకు సరిపోయే సుఫల 15 : 15 : 15 పంటకు కావలసినంత నత్రజనిని అందించే ఉజ్వల యూరియాను కూడా రాష్ట్రీయ కెమికల్స్ అండ్ ఫెర్టిలైజర్స్ తయారు చేస్తోంది. ఆర్. సి. ఎఫ్. భూసార పరీక్షలను కూడా చేస్తుంది.

వ్యవసాయ రంగానికి ఆర్. సి. ఎఫ్. ఇతోధికంగా సేవచేస్తూ రైతులు పుష్కలమైన పంటలను ప్రతిసారి పండించడానికి దోహదం చేస్తోంది.

సిరి సంపదలకు నెలవు సుఫల ఎరువు

RCF రాష్ట్రీయ కెమికల్స్ & ఫెర్టిలైజర్స్ లి.
(కేంద్ర ప్రభుత్వ యాజమాన్య సంస్థ)
[illegible] హైదరాబాద్ 500004

జిల్లావార్తలు (నెల్లూరు జిల్లా)

వార్నిష్ వాడి కలప గ్రైనెక్ తేలుతుంది, చెదలకి లోబడదని, కాలువెట్టే కూలకపోతున్నవని చెప్పి గారు ఇచ్చారని విన్నాం. అభినందనీయం

విజయమోహన్ స్వాహా

విజయమోహన్ సమితిలో రోడ్ ఇన్స్పెక్టర్‌గా వుంటూ, ఇటీవల తిక్కవరిపాళెం సమీపంగా జరిపే అభివృద్ధి పనులకోసం ప్రభుత్వం మంజూరు చేసిన డబ్బులో కొంత మొత్తం స్వాహా చేసినట్లు తెలుస్తోంది. ఈ విషయం పెద్దలు గ్రహించి, విజయమోహన్ పి.ఆర్.ఓ. ఇటీవలే బి.వి.కె కార్యకర్తలకి సినిమా చూపించారట.

పోలీసు సంచలన్ గ్రంథాలయం ఆగష్టు గ్రంథాలయ వారోత్సవాలలో ఉత్తమ పాఠకుడిగా ఎంపిక చేసిన వారికి బహుమతి ప్రదానోత్సవం ఈ నెల 12 వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు జరుగుతుంది. ఈ సభలో ఎస్.పి. శ్రీ ఎ.ఆర్. దామోదర్ ముఖ్య అతిథిగా పాల్గొని బహుమతులు ప్రదానం చేస్తారు. ఈ సభకు ప్రజలు అధిక సంఖ్యలో హాజరు కావాలని గ్రంథాలయ అధికారి కోరారు.

యల్లాయపాళెం రహదారులు

కోవూరు ఎం.ఎల్.ఏ. యల్లాయపాళెం గ్రామం నుండి ఒక సిమెంటు రోడ్డు నిర్మించవలసిందిగా ఆ గ్రామ సర్పంచ్ శ్రీ చదలవాడ సుబ్బయ్య, ఉపసర్పంచ్ శ్రీ వేములపాటి వెంకయ్య, కార్యదర్శి శ్రీ ఆత్మకూరు బాలయ్య, సహాయ కార్యదర్శి శ్రీ చిత్తలూరు వెంకయ్య ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు.

పిరంపల్లి స్కూలు పాలపాడి స్వాహా!

రాపూరు తాలూకా పిరంపల్లి అప్పర్ ప్రైమరీ స్కూలుకు 10 లీటర్ల పాలు పోసి కేటాయించారని, అయితే దానిని దాతికోది మధ్యలోనే దించేశారని, తమ స్కూలుకు ఒక్కరోజుకూడా అంధవరపు శ్రీ వి. వరదరామయ్య పోయడం లేదని ప్రధానోపాధ్యాయుడు శ్రీ ఎస్.ఎం. పీరా ఫిర్యాదు చేశారు. ఈ పాలకాం హెడ్మాస్టరు రోజూ గూడూరు నుంచి వస్తుండడంవల్ల ఒక్కోసారుకూడా స్కూలు సరిగా జరగడంలేదనికూడా అయన ఫిర్యాదుచేస్తున్నారు.

వరికుంటపాడు పశువైద్యాధికారి డాక్టర్ వెంకట్ సుబ్బారావు ఆగస్టు 15 నుండి 21 వరకు వారం రోజులు సెలవు పెట్టినట్లు, ఆ వారంలో ఆయన ఎక్కడా అందుబాటులో లేకపోవడం వల్ల పశువులకు వ్యాధులు ప్రబలినట్లు, ఆ వారంలో మామిడిపూడి పశువైద్యశాలలో పనిచేస్తున్న డాక్టర్ వెంకటేశ్వర్లు ఆయన స్థానంలో వచ్చి పనిచేసినట్లు తెలుస్తోంది.

బ్యాంకాఫ్ బరోడా సంస్థాపనోత్సవం

కావలి బ్యాంకు ప్రాంగణంలో బ్యాంకు ఆఫ్ బరోడా 61వ సంస్థాపనోత్సవం సందర్భంగా ఖాతాదార్లకు కానుకలు పంపిణీ చేశారు. బ్యాంకు మేనేజర్ శ్రీ ఎ.వి.ఎస్. ప్రసాదరావు అధ్యక్షతన జరిగిన ఈ సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆర్.డి.ఓ. శ్రీ ఎం. రామమూర్తి, డి.ఎస్.పి. శ్రీ వి. రాజారెడ్డి, డి.కో.ఆపరేటివ్ బ్యాంకు మేనేజర్ శ్రీ ఎం. వెంకటేశ్వరరావు మాట్లాడారు.

సర్వజన ఆస్పత్రి సమ్మె

సర్వజన ప్రాంతీయ ఆరోగ్య కేంద్రంలో సూపరింటెండెన్సు సమ్మె చేస్తున్నారు. రోగులను చూడ డానికి వీల్లేదని సేవలు బహిష్కరించారు. ఈ సమ్మె ప్రభావం ఔట్ పేషెంట్ విభాగంలో మరీ ఎక్కువగా కనిపిస్తోంది. ఇన్ పేషెంట్ విభాగంలో కూడా సమ్మె ప్రభావం ఉంది. ఈ సమ్మెకు ప్రధానకారణం ఆస్పత్రి సూపరింటెండెంటు డాక్టర్ ఎం. వెంకటేశ్వర్లు ఆయన స్థానంలో వచ్చి పనిచేసినట్లు తెలుస్తోంది. ఈ సమ్మెకు ప్రధానకారణం ఆస్పత్రి సూపరింటెండెంటు డాక్టర్ ఎం. వెంకటేశ్వర్లు ఆయన స్థానంలో వచ్చి పనిచేసినట్లు తెలుస్తోంది.

పూర్ణోదయ పోస్టాఫీసు

పూర్ణోదయ పోస్టాఫీసు దుస్థితి గురించి మేము ప్రచురించిన వార్తపై స్పందించి పోస్టుమాస్టర్ మార్కెటింగ్ ఇన్‌స్పెక్టర్ గారు ఆ పోస్టాఫీసును పరిశీలించి, అక్కడ పనిచేస్తున్న సిబ్బందిని మందలించినట్లు తెలిసింది. ఈ పోస్టాఫీసు ద్వారా ఎక్కువ వ్యాపారం జరుగుతున్నందున, ఇక్కడ ఒక పోస్టుమాస్టరును నియమించవలసిందిగా ఉన్నతాధికారులకు సిఫార్సు చేస్తామని ఇన్‌స్పెక్టర్ గారు చెప్పినట్లు తెలిసింది. ఈ విషయమై ప్రజలు ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేయాలి.

విద్యానగర్ కాలనీలో

కొత్త కాన్సర్ వెలుగు

విద్యానగర్ కాలనీలో ఎస్.వి. కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీ వి. వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఎస్.వి. ఎడ్యుకేషనల్ సొసైటీ సమావేశం ఏర్పాటుచేశారు. కార్యదర్శి ఎస్.బి.వి.ఎస్. ప్రిన్సిపాల్ శ్రీ వి. బాలసుబ్బారెడ్డి ప్రారంభోపన్యాసం చేశారు. ఇంజనీరింగు కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీ గోపాలరెడ్డి సమావేశం ప్రారంభించారు. సభను శ్రీ ఎన్. వెంకటసుబ్బయ్య ఆర్యశించారు. ఎస్.వి. హైస్కూల్ అసిస్టెంటు శ్రీ వి. సుబ్బారావు, తిరుపతి యూనివర్సిటీ ఎంప్లాయీస్ సెంట్ బ్యాంకు డైరక్టరు శ్రీ ఇ. సిద్ధమునిరెడ్డి, డాక్టర్ కేసనరావు, వి. అయిరావయ్య, వి. కృష్ణయ్య తదితరులు మాట్లాడారు. ఎస్.వి. హైస్కూల్ అసిస్టెంటు శ్రీ వి. కోటయ్య వందనాలు చెప్పారు.

గూడూరు వైద్య సేవ

మీర్ అసిస్టెంట్ సర్జన్ల సమ్మెవల్ల ప్రభుత్వాస్పత్రులలో వైద్యం పొందలేని రోగులకు గూడూరు ఏ.ఆర్. క్లినిక్ ఒక వరంగా వైద్యసేవలు అందిస్తున్నది. అయినప్పటికీ, ఫీజుల్ని, మోటరీ క్లిష్టమైకాక కొన్ని మందులపైనుంచి తీసి వైద్యసేవలో పాలుపంచుకొంటున్నాయి. ఈ శిబిరాన్ని ఇటీవల డి.ఎం.ఓ. శ్రీ వీరభద్రరావు ప్రారంభించారు. డాక్టర్లు వి.ఆర్. రెడ్డి, వై.వి.ప్రకాశంరెడ్డి, ఎన్. రామమోహన్, టి. శ్రీనివాసులురెడ్డి, కాస్మెటరాపు తదితరులు రోగులను పరీక్షించి, ఉచితంగా మందులిస్తున్నారు. అర్హులనుంచైనా, అవసరంవున్నవారినుంచి వైద్యసేవ ఇది.

కావలి మురుగుకాల్వలు

కావలిలో డ్రైనేజీకాలువలు లేక పరిస్థితి హీనంగా వుంది. కొంగం వెడల్పుగా స్థిరంగా వుంది, స్కూలెండ్లు వసతిగా వున్నాయి, కొందరు కానరి పొరులు ద్రావ్యస్థానాలు.

కవల వార్తలో, అప్పుడ్రాల మురుగు నీళ్ళు రోడ్లమీద కాలవడి గట్టున్నాయట. వాటినుంచివచ్చే దుర్వాసన భరించలేమం టున్నారు. స్కూలెండ్లు, వాసనరావే వరకి పోవడం కావడంలేదట. రోడ్లు అభివృద్ధికాక, రంపు ఇళ్ళలో విడుదీకుతం లేదట. పీరిక్షెట్లు అసలు వెలగడంలేదట. వీరకి మాటున రొంగతనాలు జాస్తిగా పుంటున్నా యంటున్నారు. కావలిమునిసిపాలిటీ కళ్ళు మూసుకొన్నదా?

★

ఇందిరాగాంధీ

(రేపటి కొరవ)

నిర్మూలిస్తానని వాళ్ళుచెప్పడం బూటకం తప్ప మనకేమీ అనుకుంది. ఆమె ప్రశ్నించింది.

గూడూరు తిర్మాత్ సూళ్ళూరుపేట దారిలో నాయుడుపేటకు ఇవతల కాసేపు ఆపారు. సూళ్ళూరుపేట తిరుపతి హైస్కూలు మైదానంలో పెద్ద బహిరంగ సభ. ఆ ప్రాంతమంతా ఉప్పొంగిపోతూ పోయింది. సభను కాసనసభ్యురాలు శ్రీ పిట్టా వెంకటసుబ్బయ్య స్వాగతించారు. ఇందిరాగాంధీ ఐదు నిమిషాలే మాట్లాడింది. రోజు ప్రతిదీ ఉత్తరాది రాష్ట్రాలకు అవసరానికి అవసరమైన ఆహారధాన్యాలు ఇవ్వడానికి ఆమె ఒప్పుకుంది; అయితే తమరి ఆదేశాలు వచ్చాయి. తమపార్టీ అభిమానిస్తున్నా మని అమె అన్నారు. తమపార్టీని అభిమానించడమంటే రోషరిజం, పెత్తందారిజం, పెత్తనాస్వామ్యాన్ని అభిమానించడమని ఆమె చెప్పారు.

సభానంతరం బి.బి.లో విశ్రాంతిలేకుండా మాట్లాడ్డం, తన వ్యాపన దాగా జరిగిందన్నది. బహి ఎన్నికల ఫలితాలను గూర్చి తో స్వం చెప్పడం తన అలవాటు లేదంటూ, అవిషయం కావలిస్తే మీ ముఖ్యమంత్రిని అడగండి. అన్నది. అస్సాం గొడవల్నిగూర్చి అడిగితే, అధ్యక్షుల్ని మార్చినట్లు కూడా చెయ్యనివ్వ లేదంటే, అక్కడ ప్రభుత్వం ప్రజా స్వామ్యాన్ని కాపాడ్డంలో విఫలమైందను కోవట్లేదనీ అంటూ, అనిది దేశంలో ప్రభుత్వమనేది ఒకటున్నదా అన్నట్లుంది వేటి వరిస్థితి అన్నదామె.

తర్వాత ఆమె మద్రాసు వెళ్ళారు. ఇదీ జిల్లాలో శ్రీమతి ఇందిరాగాంధీ ఏపు గంటల పర్యటన. ఈ పర్యటనలో మూడవతరానికి ఎవరికైనా ఏర్పడే అభిప్రాయం ఒక్కటే. ఇందిరాగాంధీ మళ్ళీ ప్రధాని అవ్వాలి. అందుకోసం ఏమైనా చెయ్యడానికి సిద్ధపడాలి; ఏ మూర్ఖం తగ్గకూడదు. అదే వీమనిపిస్తుంది. అదే అభిప్రాయం కలిగించింది; అనేమ చూడాము; మాట్లాడాము. మరి అవతలవాళ్ళలో ఆ అభిమానమేమిటో, ఆ అభిమాన మేమిటో అర్థంచేసుకుంది. ఇంతటి సమస్యానుకి గురిన నాయకురాలు తన దేశంలో మరొకరులేరేమోనని, ప్రపంచం మొత్తంమీదకూడా చాలా కొద్దిమంది వుంటారు.

ఇంకొక విశేషమేమిటంటే, పాతాళంగా రాజకీయ నిరంతర పర్యటన వల్ల ఆమె వక్తగా ఇర్కుకొన్నట్లు రకరకాలుగా వ్యాఖ్యానించుకొంటారు. కొందరు అభిమానంతో అనుకుంటే, కొందరు విమర్శగా చెప్పుకొంటుంటారు. కాని ఇందిరాగాంధీ విషయంలోమాత్రం అట్లా కొంత అతిశయోక్తి వుండదేమో. అభిమానంతప్ప విమర్శే వినరాదు. అంటేటి ప్రజా విశ్వాసం చూరగొన్న నాయకురాలు ఆమె.

★

శ్రీ లక్ష్మీ నర్సరి

ప్రోప్రయిటర్లు

1. శ్రీ కట్టా వెంకటసుబ్బయ్య (దాచూరు)
2. శ్రీ కె. గురుస్వామి (రైల్వేకోడూరు)

మావద్ద మేలైన విమ్మొక్కలు దొరకును.

కావలసినవారు శ్రీ లక్ష్మా మల్లారెడ్డి (చిత్తలూరు గ్రామం, రాపూరు తాలూకా, నెల్లూరుజిల్లా) గారిని సంప్రదించవలయును.

నెల్లూరులో సంప్రదించవలసినవారు

శ్రీ సుదర్శనా టింబర్ ట్రేడర్స్

సుభాస్‌చంద్రబోసురోడ్డు – నెల్లూరు

బస్సురూటు : నెల్లూరు-చేజర్ల, ఆదూరుపల్లినుండి చిత్తలూరు 2 మైళ్ళు

గంగా రెస్టారెంట్, కావేరి రూఫ్ గార్డెన్

పినాకిని సూపర్ మార్కెట్ - నెల్లూరు



అభిరుచుల కనుగుణ్యమైన ఉపాహారాలకు అపురూప సుందర భవన-

"గంగా రెస్టారెంట్" శాకాహార భోజనశాల

కె. వి. ఆర్. బ్రదర్స్ & సన్స్ అదరాభిమానాలతో

శ్రీ కలవకూరు రాఘవరెడ్డిగారి శుభాశీస్సులతో

"ఎస్‌ప్రెస్సో" కాఫీ మా ప్రత్యేకత – (కేవలం 40 పైసలకే)

Edited, Printed & Published by N. Srie Ramamurthy at The Zamin Ryot Press, Thipparajuvari Street, Nellore (AP)